సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత

ఎల్లారెడ్డిపేట, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డిపేట మండలం దుమాల గ్రామంలోని లబ్ధిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను స్థానిక నాయకులు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల వైద్యానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. గ్రామంలోని ఐదుగురు లబ్ధిదారులకు రూ.1.91 లక్షలు మంజూరయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సతీష్, హనుమంతు, రవి, శ్రీనివాస్‌గౌడ్, మాధవరెడ్డి, రాజు, ఆగం, ఎల్లయ్య, అంజయ్య, దేవయ్య, బాలయ్య, రాజం, ఎల్లం, రాజయ్య, రాములు, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

చందుర్తి నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): కోనరావుపేట మండలం నిమ్మపల్లి 132, 33 కేవి సబ్ స్టేషన్‌లో మరమ్మతు కారణంగా శనివారం బండపల్లిలో విద్యుత్ సరఫరా నిలిపి వేయ నున్నట్లు సెస్ ఏఈ మహేష్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. బండపల్లి గ్రామంలో ఉదయం 11:00 నుంచిమధ్యాహ్నం 2:00 వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఊరూరా ప్రజాపాలన కళాజాతా

వీర్నపల్లి, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి) :రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలపై తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు వీర్నపల్లి మండల కేంద్రంతోపాటు గర్జనపల్లి, వన్‌పల్లిలో శుక్రవారం కళాజాతా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అందించిన పథకాలపై అవగాహన కల్పించారు. జిల్లా సాంస్కృతిక సారథి కళాబృందం టీం లీడర్ ఎడమల శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.

సబ్ స్టేషన్ మంజూరు

వేములవాడ రూరల్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): నూకలమర్రి గ్రామానికి ప్రభుత్వం శుక్రవారం సబ్ స్టేషన్ మంజూరు చేసింది. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వినతి మేరకు గ్రామంలో రూ.2 కోట్ల 33 లక్షల 72 వేలతో 33/11 కేవీ సబ్ స్టేషన్ మంజూరైనట్లు కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు.



యాసంగికి రైతు భరోసా

- అన్నదాతల్లో ఆశలు
- ఎకరానికి రూ.7500 పంపిణీకి కసరత్తు
- అసెంబ్లీ సమావేశాల్లోగా స్పష్టత
- గతంలో 12 సార్లు పెట్టుబడి సాయం
- జిల్లాలో రైతుల అభిప్రాయాల సేకరణ
- 1.77 లక్షల ఎకరాల్లో యాసంగి సాగు అంచనా

(ఆంధ్రజ్యోతి సిరిసిల్ల)

జిల్లాలో వానాకాలం సాగు ముగిసింది. ధాన్యం కొనుగోళ్ల చివరి దశకు చేరుకున్నాయి. యాసంగి సాగుకు రైతులు సన్నద్ధం అవుతున్నారు. గత ప్రభుత్వం రైతు బంధు పేరిట పెట్టుబడి సాయం అందిం చింది. ప్రస్తుత కాం గ్రెస్ ప్రభుత్వం రైతు భరో సా పేరిట పెట్టుబడి సాయం అందజేస్తామని ప్రకటించింది. రైతు భరోసా పై స్పష్టత లేకపోవడంతోఏడాది గడిచినా అమల్లోకి రాలేదు. దీంతో ఈసారి యాసంగి నుంచి రైతు భరోసా కింద రెండు పంటలకు రూ.15 వేలు అందించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎకరానికి రూ.5 వేలు ఇవ్వగా రైతు భరోసాలో కాంగ్రెస్ ప్రభుత్వం యాసంగికి ఎకరా నికి రూ .7500 అందించనున్నారు. ఇందుకు సంబం ధించి జిల్లాలో జూలైలో 24 వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాల ద్వారా రైతుల నుంచి రైతు భరోసాపై అభిప్రాయాలు, సూచనలు, సలహాలను సేకరించారు. రైతు భరోసా ఎన్ని ఎకరాలకు ఇవ్వాలి? సాగు చేసే భూముల కు ఇవ్వా లా? అనే అంశాలపై ఆరా తీశారు. దీనికి అనుగుణం గానే సంక్రాంతి నుంచి రైతు భరోసాను అందించే విధంగా విధి విధానాలను ఖరారు చేయాలని నిర్ణయించారు. డిసెంబరు 2వ వారంలో నిర్వహించే శాసనసభ సమావేశాల్లో రైతు భరోసాపై స్పష్టత రానుంది. కౌలు రైతులకు సంబంధించి కూడా రూ.12 వేల చొప్పున సాయం అందించనున్నట్లు ప్రకటించారు. వీటిపై కూడా విధి విధానాలు వస్తాయని భావిస్తున్నారు.

మిగతా 8వ పేజీలో..



గతంలో 12 సార్లు పెట్టుబడి సాయం

గత ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయం కింద 2018 నుంచి రైతు బంధు పథకాన్ని అమలు చేసింది. మొదట ఎకరానికి రూ.4 వేల చొప్పున అందజేశారు. ఆ తరువాత రూ.5 వేలకు పెంచి రెండు పంటలకు రూ.10 వేల సాయం అందించారు. గతేడాది వరకు వానాకాలం, యాసంగి సీజన్‌లలో 1,29,407 మంది రైతులకు రూ.260.20 కోట్లు చెల్లించారు.

కౌలు రైతులకు ఊరట లభించేనా?

గత ప్రభుత్వం కౌలు రైతులను పట్టించుకోలేదనే విమర్శలు వచ్చాయి. కౌలు రైతులు వడ్డీలకు అప్పులు తెచ్చి కౌలుకు భూములు తీసుకొని వ్యవసాయం చేసి పకృతి వైపరీత్యాలతో నష్టపోయిన సంఘటనలు ఉన్నాయి. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 260 గ్రామ పంచాయతీల పరిధిలో 80 వేల మంది కౌలు రైతులు ఉన్నారు. ఏటా కౌలు ధరలు కూడా పెరుగుతున్నాయి. ప్రస్తుతం జిల్లాలో నీటి వసతి ఉన్న భూమి ఎకరానికి రూ.18 వేల నుంచి రూ.20 వేల వరకు కౌలు ధర పలుకుతోంది. ఈ పరిస్థితుల్లో రైతు భరోసా లో కౌలు రైతులకు కూడా ఊరట లభిస్తుందనే ఆశగా ఉన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

కోనరావుపేట, నవంబర్ 29 (ఆంధ్రజ్యోతి) : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. కోనరావుపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో లబ్ధిదారు లకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తోందన్నారు. ఇందులో భాగంగానే రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితి రూ.10 లక్షలకు పెంచినట్లు చెప్పారు. వివిధ అనారోగ్య కారణాలతో చికిత్స తీసుకునే వారికి అత్యవసరంగా ఎల్‌వోసీలు మం జూరు చేస్తున్నామన్నారు. అనంతరం మండలం లోని మరిమడ్ల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లో రాణించేలా శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. ఆటలు దేహదారుడ్యానికి, మనోవికాసానికి దోహదం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, ప్రజాప్రతినిధులు చందనగిరి గోపాల్, గొట్టె రుక్మిణి, పరమేష్ రెడ్డి, నరసింహచారి, సింగం నారాయణ, పుల్కం మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

చైతన్యంతోనే అఘాయిత్యాలకు అడ్డుకట్ట

ఎల్లారెడ్డిపేట,నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): యువతులు, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలకు చైతన్యంతోనే అడ్డుకట్ట వేయవచ్చని సఖి కేంద్రం ప్రతినిధి అంజలి అన్నారు. మహిళలపై హింసకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న పక్షోత్సవాల్లో భాగంగా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సామాజిక మాధ్యమాలకు యువతులు, మహిళలు దూరంగా ఉండాలన్నారు. గుర్తు తెలియని వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలన్నారు. వ్యక్తిగత వివరాలు, ఫొటోలను చేరవేయకూడదన్నారు. వేధింపులకు కుంగిపోకుండా ధైర్యంగా తమకు ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని, బాసటగా నిలుస్తామని అన్నారు. బాల్య వివాహాలకు తల్లిదండ్రులు సిద్ధమైతే తమను ఆశ్రయించాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు చంద్రమౌళి, సాగర్, భూమక్క, కవిత, గౌతమి, ప్రవళిక, గీత తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

ఎల్లారెడ్డిపేట, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ గ్రామంలోని రూ.8 లక్షల ఉపాధి హామీ పథకం నిధులతో తలపెట్టిన సీసీ రోడ్డు నిర్మాణానికి ఏఎంసీ చైర్‌పర్సన్ సబేరాబేగం స్థానిక నాయకులతో కలిసి శుక్రవారం భూమి పూజ చేశారు. గ్రామం నుంచి రాగట్లపల్లి, నల్లపోచమ్మ ఆలయం వరకు రహదారి పనులు చేపట్టనున్నామని పేర్కొన్నారు. గ్రామాల్లోని అంతర్గత రహదారుల నిర్మాణానికి అధిక నిధులు కేటాయిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జాఫర్, నాయకులు నర్సయ్య, మహేందర్, నారాయణరెడ్డి, నర్సింహారెడ్డి, రాజు, షాదుల్లా, మల్లారెడ్డి, హన్మండ్లు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ అఖిల్ మహాజన్

రౌడీ షీటర్లపై నిఘా తీవ్రతరం

- ఎస్పీ అఖిల్ మహాజన్
- వేములవాడ సబ్ డివిజన్ అధికారులతో నేర సమీక్ష

6



దీపాలు వెలిగిస్తున్న భక్తులు

రాజన్న ఆలయం భక్తజన సంద్రం

- వైభవంగా సామూహిక కార్తీక దీపోత్సవం
- ఘనంగా మహాలింగార్చన

5

మెరుగైన వైద్యం అందించేందుకు కృషి

● ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



ఓటీ విభాగాన్ని ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ టౌన్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తున్నానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ ఏరియా ఆసుపత్రిలో శుక్రవారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ వసంతరావు, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ పెంచలయ్యతో కలిసి మైనర్ ఓటీ విభాగాన్ని ప్రారంభించారు. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో బ్లడ్ బ్యాంకు కోసం కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా రెడ్‌క్రాస్ ప్రతినిధులకు స్థలం కేటాయింపు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో బ్లడ్ బ్యాంకు ఏర్పాటుతో ఈ ప్రాంత ప్రజలకు, రాజన్న భక్తులకు అత్యవసర సమయాల్లో రక్తం సులువుగా దొరుకుతుందన్నారు. రాజన్న భక్తులతోపాటు ఈ ప్రాంత ప్రజలకు అందరికీ అందుబాటులో ఉండాలనే ముఖ్య ఉద్దేశంతో వేములవాడలో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. భవన నిర్మాణం కోసం ఆసుపత్రి ఆవరణలో వెయ్యి గజాల స్థలాన్ని కేటాయించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ సొసైటీ గౌరవ అధ్యక్షుడు గవర్నర్‌కు ధన్యవాదాలు తెలిపారు. సొసైటీ రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు గుడ్ల రవి, ఉపాధ్యక్షులు ప్రయకరావు, వేణు కుమార్, కార్యదర్శి శివ, కమిటీ సభ్యులు సంగీతం శ్రీనివాస్, బూడిమే శివప్రసాద్, రఘు, వెంకటేశం, రాజమల్లు, నాగశంకర్, ఎల్ల లక్ష్మీ నారాయణకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

తెలంగాణ ఉద్యమానికి దిక్సూచి కేసీఆర్

● ఎమ్మెల్సీ కవి, రచయిత దేశపతి శ్రీనివాస్



సిరిసిల్లలో మాట్లాడుతున్న దేశపతి శ్రీనివాస్

సిరిసిల్ల టౌన్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఉద్యమానికి దిక్సూచి కేసీఆర్ అని ఎమ్మెల్సీ కవి, రచయిత దేశపతి శ్రీనివాస్ అన్నారు. దీక్షా దివస్ సందర్భంగా శుక్రవారం బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో సిరిసిల్ల కొత్తబస్టాండ్ వద్ద తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు క్షీరాభిషేకం చేశారు. కొత్త బస్టాండ్‌లోని తెలంగాణ అమరువీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. పట్టణంలోని నేతన్న, అంబేద్కర్ విగ్రహానికి, మహాత్మగాంధీ విగ్రహానికి, కొండ లక్ష్మణ్ బాపూజీ, సర్వాయి పాపన విగ్రహాలకు పూల మాలలు వేశారు. అనంతరం బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయం ఎదుట ఆపార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన దీక్షా దివస్‌లో అమరువీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశపత్తి శ్రీనివాస్ మాట్లాడారు. కేసీఆర్ ఆనవాలు మలిపేయాలనుకున్న నీకు అంటుకున్న బ్యాగుల మరక చరిత్రలో మలిగిపోదని, కేసీఆర్‌కు ఉన్న కీర్తి తొలగిపోదని అన్నారు. ఎన్నికల ఫలితాలు అనుకున్నట్టు రాకపోవచ్చని, తెలంగాణ సామాజిక లక్ష్యం కోసం నిలబడిన వ్యక్తికి ఒకసారి జయం మరోసారి అపజయం రావచ్చని అన్నారు. సిరిసిల్ల గడ్డ మీద తెలంగాణ కోసం నిలబడినవారు ప్రతీసారి జయాన్నే పొందారని, సిరిసిల్లకు శిరస్సు వంచి మొక్కుతున్నాని అన్నారు. సిరిసిల్లలో చేనేత కార్మికుల ఆత్మహత్యలు తెలంగాణ పోరాటాన్ని పురికొల్పాయని, 1952లో ఉద్యమం ప్రారంభమైందని అన్నారు. 1969లో 369 మంది బిడ్డలు అసెంబ్లీ ముందు అమరులయ్యారన్నారు. దిక్కుతోచని పరిస్థితుల్లో సాగిన తెలంగాణ ప్రయాణాన్ని మలుపు తిప్పి గెలపుబాటలో పయనింప జేసిన చారిత్రత్మక దీక్ష కేసీఆర్ ఆమరణ దీక్ష అన్నారు. నవంబరు 29 దీక్ష దివస్ చరిత్రలో ఒక మహత్తరమైన రోజన్నారు. నవంబరు 29 లేనిది డిసెంబరు 9 లేదని, డిసెంబరు 9 లేనిది జూన్ 2లేదని అన్నారు. జూన్ 2 తెలంగాణ పుట్టుకకు కేసీఆర్ దీక్ష మంత్రసాని అయ్యిందన్నారు. కేసీఆర్ ఆనవాలు మలిపేస్తానంటున్నాడని, నవంబరు 29 దీక్షను మలిపేస్తావా? అని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమాన్ని నడిపించిన దిక్సూచి కేసీఆర్ అని, చరిత్ర నుదిట మీద కాలం చేసిన సంతకం కేసీఆర్ అని, కాగితాల మీద సంతకం కాదని అన్నారు. కేసీఆర్ ఆనవాలు మలిపేయడం అంటే మలిదశ తెలంగాణ ఉద్యమాన్నే మలిపేయాలనుకుంటున్నాడని ఆరోపించారు. కనిపించని కిరీటాలు పెట్టుకుంటాడంటని, తెలంగాణ తల్లికి కిరీటం ఉండవద్దంటని అన్నారు. తెలంగాణ తల్లికి కిరీటం ఉంటే దొరసానిలా ఉందని వక్రబుద్ధిని ప్రదర్శించాడని,

మిగతా 8వ పేజీలో..



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

ప్రభుత్వమే బీములు ఇవ్వాలి

తంగళ్లపల్లి, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వమే నేరుగా బీములు, కోములు ఇవ్వాలని కుటీర పవర్ లూం వస్త్ర ఉత్పత్తి దారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు గోనె పర్శరాం డిమాండ్ చేశారు. శుక్రవారం తంగళ్లపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. రాబోయే రోజుల్లో కుటీర పవర్‌లూం ఉత్పత్తి దారులను ప్రత్యేక కేటగిరీగా గుర్తించాలన్నారు. గతంలో టెక్స్‌టైల్ పార్కులో పరిశ్రమలకు ఆర్‌వీఎం ఇచ్చిన విధంగా బీములు, కోములు అందించాలన్నారు. సమావేశంలో తంగళ్లపల్లి కుటీర పవర్‌లూం ఉత్పత్తిదారులు పాల్గొన్నారు .

నేడు గంభీరావుపేటకు ప్రభుత్వ విప్ రాక

గంభీరావుపేట, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): గంభీరావుపేట మండలంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాల్లో భాగంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ సిరిసిల్ల నియోజక వర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి శనివారం పర్యటించనున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హమీద్ తెలిపారు. శుక్రవారం వంతెన భూమిపూజ స్థలాన్ని నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోరంటాల గ్రామంలో రూ.62 లక్షలతో నిర్మించతలపెట్టిన వంతెనకు భూమిపూజ చేయనున్నారని పేర్కొన్నారు. దమ్మన్నపేటలో రూ.24 లక్షలతో నిర్మించిన పల్లె దవాఖానాను ప్రారంభిస్తారని వెల్లడించారు. కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి పర్శ హన్మండ్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్రారెడ్డి, నాయకులు ఉన్నారు.

రైతుల సంక్షేమానికి ప్రభుత్వ ప్రాధాన్యం



సంబరాల్లో పాల్గొన్న ఏఎంసీ పాలకవర్గం

ఇల్లంతకుంట, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని ఏఎంసీ చైర్‌పర్సన్ ఐరెడ్డి చైతన్యమహేందర్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని ఏఎంసీ కార్యాలయంలో శుక్రవారం రైతుపండుగ నిర్వహించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రైతులకు ఏకకాలంలో రూ.2లక్షల వరకు రుణమాఫీ చేసిన ఘనత ప్రభుత్వానికి దక్కిందన్నారు. రైతులు పండించిన ప్రతీ ధాన్యంపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు.కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూంపెల్లి రాఘవరెడ్డి, ఏఎమ్‌సీ వైస్‌చైర్మన్ ఎలగందుల ప్రసాద్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

తంగళ్లపల్లి, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): లయన్స్ క్లబ్ ఆఫ్ సిరిసిల్ల ఆధ్వర్యంలో తంగళ్లపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర మహిళా గిరిజన సంక్షేమ కళాశాలలో విద్యార్థినులకు ఉచిత చర్మ వ్యాధుల వైద్య శిబిరం శుక్రవారం ఏర్పాటు చేశారు. డెర్మోటాలజిస్ట్ డాక్టర్ అస్మా అంజుమ్ విద్యార్థినులకు చర్మ వ్యాధులపై అవగాహన కల్పించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ప్రెసిడెంట్ లయన్ బచ్చు భాను చందర్, సెక్రెటరీ లయన్ డాక్టర్ దోర్నాల శ్యామ్ సుందర్ రెడ్డి, పీడీజీ లయన్ అనంతుల శివప్రసాద్, జోన్ చైర్‌పర్సన్ లయన్ మడుపు నవీన్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్‌పాల్గొన్నారు.

ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ మొదటి స్థానం



మాట్లాడుతున్న మార్కెట్ కమిటీ చైర్ పర్సన్

గంభీరావుపేట, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో ఉందని గంభీరావుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కొమిరిశెట్టి విజయ తిరుపతి అన్నారు. గంభీరావుపేట వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజా పాలన ప్రథమ సంవత్సరంలో భాగంగా గంభీరావుపేట మార్కెట్ యార్డులో ఈ నెల 28న ప్రారంభమైన రైతు పండగ కార్యక్రమాలు 30న ముగియనున్నట్లు చెప్పారు. మండలంలో ఇప్పటి వరకు దొడ్డు రకం 1,80,502 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేశామన్నారు. సన్న రకం ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని, రూ.500 బోనస్ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 30న చలో మహబూబ్‌నగర్ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ మావేశంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హమీద్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మండ్లు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అంజిరెడ్డి, డైరెక్టర్లు లక్ష్మణ్‌రావు, రాజం, విఠల్, ప్రభాకర్, కోట లింగం, కృష్ణమూర్తి, బాల్‌రెడ్డి, గంగరాజుగౌడ్, నాయకులు బంగ్లరాజు, జంగం రాజులు తదితరులు ఉన్నారు.

రైతు పండుగకు తరలిరావాలి : కలెక్టర్



సిరిసిల్ల, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో శనివారం రైతు పండుగ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని రైతులు తమ గ్రామాలకు సమీపంలో ఉన్న రైతు వేదికల వద్దకు తరలిరావాలని కోరారు. రైతు పండుగ వేడుకల్లో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహబూబ్ నగర్ జిల్లా నుంచి రైతులను ఉద్దేశించి మాట్లాడుతారని, మధ్యాహ్నం 2 గంటల నుంచి ప్రత్యక్ష ప్రసారం ఉంటుందని తెలిపారు. ఇందు కోసం జిల్లాలోని 13 రైతు వేదికల్లో ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. కోన రావుపేట మండలం నిజామాబాద్, తంగళ్లపల్లి మండలం తాడూర్, గంభీరావుపేట మండలం నర్మాల, రుద్రంగి మండల కేంద్రం, ముస్తాబాద్ మండలం బందనకల్, ఎల్లారెడ్డి పేట మండలం బొప్పాపూర్, వేముల వాడ రూరల్ మండలం హన్మాజి పేట, సిరిసిల్ల మున్సిపల్ పరిధి లోని చంద్రంపేట, చందుర్తి మం డల కేంద్రం, బోయినపల్లి మం డలం కొదురుపాక, వేముల వాడ అర్బన్ మండలం మారుపాక, వీర్నపల్లి, ఇల్లంతకుంట మండల కేంద్రాల్లోని రైతువేదికల్లో వేడుకలు నిర్వహించనున్నట్లు వివరించారు.

చందుర్తి: చందుర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం రైతు పండుగ సంబరాలు నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి దుర్గారాజు ప్రకటనలో తెలిపారు.

ఆంధ్రజ్యోతి



కార్ అండ్ బైక్ రేస్

నవంబర్ నెల కూపన్ నంబర్ - 3

పాఠకుని పూర్తి పేరు : ....

డోర్ నెంబరు : ....

వీధి పేరు : ....

గ్రామం / పట్టణం : ....

మండలం : ....

జిల్లా : ....

పోస్టల్ పిన్‌కోడ్ : ....

ఫోన్ నంబర్ : ....

నాలుగు నెలల్లో ఆంధ్రజ్యోతి డ్రాలో ఇది నవంబర్ నెల మూడవ కూపన్ ఈ కూపన్‌లో మీ అడ్రస్ పూర్తి చేసి ఈ నెలలో ఇచ్చే మూడు కూపన్లను ఒక సెట్‌గా చేసి మీ వద్దనే ఉంచి నాలుగు నెలలు అయిన తర్వాత మొత్తం 12 కూపన్లను నాలుగు సెట్లుగా చేసి 2025 మార్చ్ నెల 10వ తేది నాటికి ఈ క్రింది అడ్రస్‌కు పోస్ట్ ద్వారా కాని, స్వయంగా కాని అందచేయవలెను.



నోట్ : సెట్‌గా కాకుండా విడిగా పంపిన కూపన్లు చెల్లవు.

* చట్ట ప్రకారం నిబంధనలు వర్తించును.

కూపన్లు పంపవలసిన చిరునామా

ఆంధ్రజ్యోతి బిల్డింగ్, హౌసింగ్ బోర్డ్ కాలనీ,
మానేర్ బైపాస్ రోడ్, తీగల వంతెన దగ్గర, కరీంనగర్.
సెల్ : 99854 11271, 99854 11274

అప్పుల బాధతో కౌలు రైతు ఆత్మహత్య

జమ్మికుంట రూరల్, నవంబరు 29(ఆంధ్యజ్యోతి): కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం పాపక్కపల్లి గ్రామానికి చెందిన బోరాల రాజేందర్ (30) అనే కౌలు రైతు అప్పుల బాధతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పాపక్కపల్లి గ్రామానికి చెందిన రాజేందర్ తనకు సొంతంగా ఉన్న ఎకరంతో పాటు మరో నాలుగు ఎకరాలు కౌలుకు తీసుకొని పత్తి పంట సాగు చేస్తున్నాడు. రెండేళ్లుగా ఆశించిన మేర పంట దిగుబడి రావడం లేదు. పంట పెట్టుబడి కోసం చేసిన అప్పులు సుమారు 6లక్షల రూపాయల వరకు పెరిగిపోయాయి. పంట దిగుబడి రావడం లేదని, చేసిన అప్పులు ఎలా తీర్చాలని మనస్తాపం చెందాడు. ఈ నెల 23న ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు తాగాడు. కొంత సేపటికి ఇంటికి వచ్చిన కుటుంబ సభ్యులు రాజేందర్‌ను ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. రాజేందర్ భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నా మని పట్టణ సీఐ వరంగంటి రవికుమార్ తెలిపారు.

నాగారంలో గల్ఫ్ బాధితుడు..

కోనరావుపేట, నవంబర్ 29 (ఆంధ్రజ్యోతి): అప్పుల బాధతో గడ్డి మందుతాగి ఆత్మహత్యకు యత్నించిన గల్ఫ్‌బాధితుడు చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. పోలీసుల వివరాల ప్రకారం.. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నాగారం గ్రామానికి చెందిన దూస వెంకటేష్ (34) అనే యువకుడు ఆరు నెలల క్రితం రూ.3 లక్షల అప్పు చేసి ఉపాధి నిమిత్తం దుబాయ్‌కి వెళ్లాడు. వెళ్లిన కంపెనీలో సరైన పని లేకపోవడం, మరో చోట పని దొరకకపోవడంతో మూడు నెలల క్రితం స్వగ్రామానికి తిరిగి వచ్చాడు. గ్రామంలో చేసేందుకు పనిలేక, అప్పులు తీర్చే మార్గం కనిపించక మనోవేదనకు గురయ్యాడు. ఈ నెల 23న గ్రామ శివారులో గడ్డి మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. కుటుంబ సభ్యులు ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. పరిస్థితి విషమించి శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందాడు. వెంకటేష్‌కు భార్య సంధ్య, ఇద్దరు కూతుర్లు నిత్యశ్రీ, నయనశ్రీ ఉన్నారు.

కాంగ్రెస్ పాలనలో గురుకులాలు అస్తవ్యస్తం



మాట్లాడుతున్న విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శేఖర్ స్వేరో

గణేశ్‌నగర్, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పాలనలో గురుకులాలు అస్తవ్యస్తంగా మారాయని ఎస్సీఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొంకటి శేఖర్ స్వేరో అన్నారు. డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌పై మానవతరాయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ముకరంపుర చౌరస్తాలోని ఓ ప్రైవేటు హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రవీణ్‌కుమార్ గురుకుల పర్యటన అంటే కాంగ్రెస్ వాళ్లకు భయమేస్తోందన్నారు. గతంలో ప్రవీణ్‌కుమార్ గురుకులాల సెక్రటరీగా ఉన్నప్పుడు వాటిని ప్రపంచంలోనే ఉన్నత స్థాయికి తీసుకెళ్లారన్నారు. వాటికి ప్రత్యేకమైన బడ్జెట్ కేటాయించేలా అనేక కృషి చేశారన్నారు. పిల్లలను ఉన్నత లక్ష్యాలతో గమ్యం వైపు పయనించేలా చేశారన్నారు. వందల మంది డాక్టర్లను, ఇంజనీర్లను తయారు చేశార న్నారు. దాదాపు 50దేశాలలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పిల్లలు చదివేలా చేశారన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పిల్లలకు విదేశాలలో చదువుకునేందుకు ఆర్థిక స్తోమత లేని వారికి ప్రభుత్వం నుంచి విదేశీ విద్య నిధి రూ. 20 లక్షలు ఇచ్చే విధంగా అప్పటి ముఖ్య మంత్రి కేసీఆర్‌ని ఒప్పించారన్నారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందేలా కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో శాతవాహన ఇంచార్జి చుక్క శ్రీనివాస్. కరీంనగర్ పట్టణ అధ్యక్షులు బొంకూరి మోహన్, అన్వేష్. శాతవాహన ప్రెసిడెంట్ కల్యాణ్ విద్యార్థి నాయకులు సోహెల్, సాదిక్, మహేశ్వరి పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పతకాలు సాధించిన దివ్యాంగులు


దివ్యాంగులను అభినందిస్తున్న శైలజ

సిరిసిల్ల టౌన్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి దివ్యాంగుల క్రీడల్లో జిల్లాకు చెందిన దివ్యాంగులు ద్వితీయ స్థానంలో నిలిచారు. జిల్లా దివ్యాంగులు వికలాంగులు, వయోవృద్ధులు సంక్షేమ శాఖ డైరెక్టర్ శైలజ చేతుల మీదుగా దివ్యాంగులు సిల్వర్ మెడల్స్ అందుకున్నారు. రాష్ట్ర స్థాయి దివ్యాంగుల క్రీడల్లో సిల్వర్ మెడల్స్‌ను సాధించిన దివ్యాంగులను శుక్రవారం సిరిసిల్లలో జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీ రాజం అభినందించారు. అంతర్జాతీయం దివ్యాం గుల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో ఈనెల 27, 28 తేదీల్లో రాష్ట్ర స్థాయి దివ్యాంగుల క్రీడా పోటీలు నిర్వహించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా నుంచి రాష్ట్ర స్థాయి సీనియర్ అంధుల రన్నింగ్ పోటీలో ఎం.కార్తీక్(వెంకటాపూర్), ఆర్థోపెడిక్ సీనియర్ షాట్‌పుట్ త్రోలో ఎం .అర్చన (చంద్రంపేట) ద్వితీయ స్థానంలో నిలచి పతకాలు అందుకున్నారు.

షార్జా ఎయిర్‌పోర్టులో నంచర్ల వాసి అరెస్టు

- విడుదల చేయించాలని ప్రవాసీ ప్రజావాణిలో దరఖాస్తు



ప్రవాసీ ప్రజావాణిలో దరఖాస్తు చేస్తున్న శ్రీధర్ తల్లి ప్రమీల

పెగడపల్లి, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం నంచర్ల గ్రామానికి చెందిన సుంకరి శ్రీధర్ యూఏఈలోని షార్జా ఏయిర్ పోర్టులో అరెస్ట్ అయ్యారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. నంచర్ల గ్రామానికి చెందిన సుంకరి శ్రీధర్ బతుకుదెరువు కోసం గల్ఫ్ వెళ్లాడు. అక్కడ పనులు చేసి ఈ నెల 17న స్వదేశం వచ్చే క్రమంలో యూఏఈలోని షార్జా ఏయిర్ పోర్టులో పాత మొబైల్ సిమ్ కార్డు పైన మూడు లక్షల రూపాయలు (12,850 దిర్హంలు) బాకీ ఉందని అక్కడి పోలీసులు అరెస్టు చేయడంతో జైలు పాలయ్యాడు. శ్రీధర్ పేరుపై ఉన్న పాత మొబైల్ ఫోన్ సిమ్ కార్డును ఎవరో దుర్వినియోగం చేయడం వలనే ఈ పరిస్థితి తలెత్తిందని శ్రీధర్ తల్లి ప్రమీల తెలిపారు. ప్రభుత్వం ద్వారా అడ్వకేట్‌ను నియమించి శ్రీధర్‌కు న్యాయ సహాయం కల్పించాలని, అమాయకుడైన తన కుమారుడిని షార్జా జైలు నుంచి విడిపించి ఇండియాకు తెప్పించాలని శ్రీధర్ తల్లి ప్రమీల శుక్రవారం హైదరాబాద్ బేగంపేట మహాత్మా జ్యోతిబాపూలే ప్రజాభవన్ ప్రవాసీ ప్రజావాణిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరతూ విజ్ఞప్తి చేశారు. ఆమె వెంట కాంగ్రెస్ ఎన్నారై సెల్ కన్వీనర్ మంద భీంరెడ్డి, గల్ఫ్ జెఏసీ నాయకులు చెన్నమనేని శ్రీనివాస్‌రావు ఉన్నారు.

ఎన్నాళ్లీ వెట్టిచాకిరి..

- 18 ఏళ్లుగా కాంట్రాక్టు పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న ఆర్టిజన్ కార్మికులు
- రెగ్యులరైజ్ చేయాలని వేడుకోలు


సబ్‌స్టేషన్ ఆర్టిజన్ కార్మికులు



జేఏసీ ఆధ్వర్యంలో నిరసన తెలియజేస్తున్న నాయకులు(ఫైల్)

గణేశ్‌నగర్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ శాఖలో 800 మంది ఆర్టిజన్ కార్మికులు 18 ఏళ్లుగా కాంట్రాక్టు పద్ధతిలో విధులు నిర్వహిస్తున్నారు. వీరిందరినీ పర్మినెంట్ చేస్తామని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు హామీ ఇచ్చారు. అది కార్యరూపం దాల్చలేదు. జూలై 2017లో ఆర్టిజన్ కార్మికులను విద్యుత్ శాఖలో విలీనం చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కొంతమంది నిరుద్యోగులు ఇది అక్రమమంటూ కోర్టులో కేసు వేశారు. ఆర్టిజన్ కార్మికులు కోర్టుకు వెళ్లగా హైకోర్టుకు వారికి అనుకూలంగా సెప్టెంబరు 2018లో తీర్పు ఇచ్చింది. తర్వాత ప్రభుత్వం ఆ విషయం మరిచిపోవడంతో ఆర్టిజన్ కార్మికులు కాంట్రాక్టు పద్ధతిలోనే పని చేస్తున్నారు.

● పని భారం

ఆర్టిజన్ కార్మికులపై రోజురోజుకు పనిభారం పెరుగుతోంది. ఒక్కో సబ్‌స్టేషన్లలో ఐదుగురు చేయవలసిన పనిని ఇద్దరు, ముగ్గురితో చేయిస్తున్నారు. స్టాండింగ్ ఆర్డర్ సర్వీస్ రూల్స్ ప్రకారం ఎనిమిది గంటల షిఫ్ట్ డ్యూటీ, వారంతపు సెలవు ఇవ్వాలి. ఓవర్‌టైం చేయిస్తే అందుకు వేతనం ఇవ్వాలి. కాని ఇందుకు విరు ద్ధంగా ఎక్కువ సేపు పని చేస్తున్నారు. ఎటువంటి అదనపు వేతన ఇవ్వడం లేదు. సిబ్బంది కొరతతో వారం రోజులు డ్యూటీలో ఉండాల్సిన పరిస్థితి ఉంది. చాలీచాలని జీతాలతో, భద్రత లేని ఉద్యోగం చేస్తూ ఆర్టిజన్ కార్మికులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. స్టాండింగ్ ఆర్డర్ సర్వీస్ రూల్స్ ప్రకారం గ్రేడ్ మార్చితే ఒక్కో కార్మికుడికి మూడువేల నుంచి ఐదువేల రూపాయల వరకు జీతం పెరుగుతుంది.

రెగ్యులర్ పోస్టులోకి కన్వర్షన్ ఇస్తే ప్రస్తు తం తీసుకుంటున్న జీతభత్యాలు మాత్రమే వస్తా యి. ప్రభుత్వ ఉద్యోగులుగా ఉంటారు. పర్మినెంట్ చేస్తే ప్రభుత్వంపైన ఆర్థిక భారం తగ్గించేందుకు తాము ఇప్పుడు ఇస్తున్న జీతభత్యాలతోనే పని చేస్తామని, తమకు ఎలాంటి అభ్యంతరం లేదని ఆర్టిజన్లు అంటున్నారు. ప్రభుత్వం స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

సమస్యలను పరిష్కరించండి..


ప్రాణాలను లెక్కచేయకుండా సేవలందిస్తున్న ఆర్టిజన్ కార్మికులను పర్మినెంట్ చేయాలి. ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలో 20 వేల పైచిలుకు ఆర్టిజన్ కార్మికులు పనిచేస్తున్నారు. తమను పర్మినెంట్ చేయాలని వీరందరూ కోరుతున్నారు. ప్రభుత్వాలు విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి.

- రఘునాథ్‌రెడ్డి, టీవీఏసీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి

చాలీచాలని జీతాలతో పని చేస్తున్నాం..


చాలీచాలని జీతాలతో 18 ఏళ్లుగా విద్యుత్ శాఖలో ఆర్టిజన్ కార్మికులుగా పనిచేస్తున్నాం. గత ప్రభుత్వం ఆర్టిజన్ కార్మికులను విద్యుత్ శాఖలో విలీనం చేస్తూ ఉత్తర్వులు జారీ చేసి నిలిపివేశారు. కాంగ్రెస్ ప్రభుత్వమైనా మా సమస్యలు పరిష్కరించాలి.

- శివ కృష్ణ, విద్యుత్ ఆర్టిజన్ కన్వర్షన్ జేఏసీ జిల్లా అధ్యక్షుడు

మా సేవలను గుర్తించండి


విద్యుత్ సంస్థకు ఏళ్లుగా సేవ చేస్తున్నాం. కష్టాలు ఎదురైనా ప్రజలకు విద్యుత్ అందిస్తున్నాం. మా సేవలను గుర్తించి రెగ్యులర్ పోస్టులోక్లి కన్వర్షన్ చేయాలని కోరుతున్నాం.

- కునుసోత్ శ్రీనివాస్‌నాయక్, ఆర్టిజన్ గ్రేడ్ -1 కార్మికుడు

తప్పిపోయిన బాలుడు

- పోలీసులకు అప్పగించిన స్థానికులు


తప్పిపోయిన బాలుడు

కరీంనగర్ క్రైం, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్‌లో శుక్రవారం ఒక ఓ బాలుడు తప్పిపోగా ఒంటరిగా రోడ్డుపై బాలుడిని చూసినవారు ఒకటో టౌన్ పోలీసులకు అప్పగించారు. తప్పిపోయిన బాబు హిందీ మాట్లాడుతున్నాడని, సంబంధించిన వారు గుర్తించి తీసుకువెళ్లాలని పోలీసులు కోరుతున్నారు.

లైంగిక వేధింపు కేసులో రెండేళ్లు జైలు శిక్ష

జగిత్యాల క్రైం, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): మైనర్ బాలికను లైంగికంగా వేధించిన కేసులో ఒకరికి రెండేళ్ల జైలు శిక్షతో పాటు, రెండు వేల రూపాయల జరిమానా విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీలిమ శుక్రవారం తీర్పు వెలువరించారు. పెగడపల్లి పోలీసు స్టేషన్ పరిధిలోని ఓ మైనర్ బాలికను ప్రభాకర్(25) అనే వ్యక్తి లైంగికంగా వేధించడంతో బాధితురాలు పెగడపెల్లి పోలీసులకు నాలుగేళ్ల క్రితం ఫిర్యాదు చేయగా, పోక్సో యాక్టు కింద కేసు నమోదు చేశారు. కోర్టు డ్యూటీ అధికారులు సరైన సాక్ష్యులను కోర్టులో ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ రామకృష్ణరావు కేసును వాదించారు. నేరం రుజువు కావడంతో ముద్దాయి ప్రభాకర్‌కు న్యాయమూర్తి జైలుశిక్షతో పాటు జరిమానా విధించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

ఇబ్రహీంపట్నం, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): మెట్‌పల్లి పట్టణానికి చెందిన ఆరె రమేష్ (39) అనే యువకుడు శుక్రవారం మధ్యాహ్నం రోడ్డు ప్రమాదానికి గురై మరణించాడు. మెట్‌పల్లికి చెందిన రమేష్ మేడిపల్లి గ్రామంలో వారి వృత్తిలో భాగంగా కుటుంబంతో నివసిస్తున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం మేడిపల్లి నుంచి మెట్‌పల్లికి అతని ద్విచక్రవాహనంపై బయలుదేరాడు. ద్విచక్ర వాహనాన్ని అతి వేగంగా, నడుపుతూ ఇబ్రహీంపట్నం క్రాసింగ్ వద్ద వాహనం అదుపు తప్పి పక్కనున్న చెట్టుకు ఢీకొట్టి బండరాళ్లపై పడగా తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మరణించాడు. మృతుడు రమేష్ భార్య జమున ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఇబ్రహీంపట్నం ఎస్సై అనిల్ తెలిపారు.

డేంజర్.. సెల్‌ఫోన్ డ్రైవింగ్

- రెప్పపాటులో ప్రమాదాలు- గాలిలో కలుస్తున్న ప్రాణాలు



సిరిసిల్ల క్రైం, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): సెల్ ఫోన్ వాడుతూ డ్రైవింగ్ చేయడం ప్రమాదకరంగా మారింది. ఏ వాహన చోదకుడిని చూసినా సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడమే కనిపిస్తుంది. ఇయర్‌ఫోన్స్‌తోనూ ప్రమాదాలు తప్పడంలేదు. ఇయర్‌ఫోన్స్ పెట్టుకొని మ్యూజిక్ జోష్‌లో అతివేగంగా వాహనాలను నడుపుతున్నారు. వెనక నుంచి వచ్చే వాహనాల శబ్దం వినిపించక ప్రమాదాలకు గురవుతున్నారు. ఇలా రాజన్న సిరిసిల్ల జిల్లాలో తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ప్రధానంగా ద్విచక్రవాహనదారులు చెవిలో ఇయర్‌ఫోన్స్ పెట్టుకొని అతివేగంగా వెలుతూ ప్రమాదాల బారిన పడుతున్నారు.

మ్యూజిక్ వింటూ డ్రైవింగ్..

యువత ఇయర్‌ఫోన్‌ల ద్వారా మ్యూజిక్ వినే జోష్‌లో ద్విచక్ర వాహనాలను అతివేగంగా నడుపుతూ ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇయర్‌ఫోన్స్ పెట్టుకుని రోడ్డుపై వాహనాలు నడుపుతూ వెనుక వచ్చే వాహనాలను పట్టించుకోవడంలేదు. ఇటీవలఇయర్‌ఫోన్లు, హెడ్‌ఫోన్లు వాడకం పెరిగింది. వీటి ద్వారా బయట శబ్దాలు అసలు వినిపించవు. ఈ తరహా ఇయర్‌ఫోన్లు వాడుతూ రోడ్డు దాటడం, డ్రైవ్ చేయడం అత్యంత ప్రమాదకరం. చుట్టుపక్కల శబ్దాలు వినిపించక ప్రమాదాలు జరుగుతున్నాయి. ద్విచక్రవాహనదారులే కాకుండా ఆటోలు, కార్లలో పెద్ద సౌండ్స్‌తో పాటలు వింటూ డ్రైవింగ్‌చేస్తూ ప్రమాదాలకు కారణమవుతున్నారు. హెల్మెట్‌లోనూ సెల్‌ఫోన్ పెట్టుకొని మాట్లాడుతూ డ్రైవ్ చేస్తూ ప్రమాదాలకు గురవుతున్నారు. ద్విచక్రవాహనాలు నడిపే చాలామంది హెల్మెట్‌లో సెల్‌ఫోన్ పెట్టుకొని ఇతరులతో మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తున్నారు. హెల్మెట్‌లోపల చెవి దగ్గర సెల్‌ఫోన్ పెట్టుకోవడంతో పక్కనుంచి వచ్చే వాహనాల హారన్ వినడపడక ప్రమాదాల బారిన పడుతున్నారు. కొందరు ఫోన్‌లు పట్టుకుని చాటింగ్ చేస్తూ డ్రైవ్ చేస్తుంటారు. దృష్టి రోడ్డుపై పెట్టకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి.

● డ్రైవింగ్‌పై దృష్టి పెట్టాలి

వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు క్షేమంగా గమ్యం చేరాలి. ప్రతి వాహనచోదకుడు డ్రైవింగ్‌లో ఉన్నప్పుడు రోడ్డుపై మాత్రమే దృష్టి సారించాలి. స్టీరింగ్ చేతిలో ఉన్నప్పుడు ఫోన్ మాట్లాడననే నియమం పెట్టుకోవాలి. ఒకవేళ మాట్లాడాల్సి వచ్చినా రోడ్డు పక్కన వాహనం నిలిపి మాట్లాడాలి.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు


డ్రైవింగ్ సమయంలో నిబంధనలు పాటించనివారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. సిరిసిల్లలో యువత అతివేగంగా వెళుతూ ప్రమాదాలకు కారణమవుతున్నారు. మైనర్లకు వాహనం ఇచ్చే తల్లిదండ్రులపై కేసులు నమోదుచేస్తాం. వాహనాలు నడుపుతూ సెల్‌ఫోన్ మాట్లాడితే జరిమానా విధిస్తాం. **- అఖిల్ మహజన్, ఎస్పీ , రాజన్న సిరిసిల్ల జిల్లా**

యువత క్రీడల్లో రాణించాలి


మాట్లాడుతున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు

హుజూరాబాద్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించినప్పుడే రాష్ట్రానికి, దేశానికి పేరు వస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు అన్నారు. హుజూరాబాద్ హైస్కూల్ మైదానంలో శుక్రవారం రాష్ట్రస్థాయి అండర్-14 ఎస్‌జీఎఫ్ బాల బాలికల హాకీ క్రీడలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే నాగరాజు ఆటగాళ్లను పరిచయం చేసుకొని క్రీడలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, శారీరక దృఢత్వాన్ని కలిగిస్తాయన్నారు. హుజూరాబాద్ హాకీకి పుట్టినిల్లు అన్నారు. ఎంతో మంది ఇక్కడ నేర్చుకొని రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్నారని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక, బండ శ్రీనివాస్, వర్థినేని రవీందర్‌రావు, సబ్బని వెంకట్, టౌన్ సీఐ తిరుమల్‌గౌడ్, సొల్లు సారయ్య, పీఈటీలు రాజిరెడ్డి, వేణుగో పాల్, సారయ్య, రవికుమార్, భాగ్యలక్ష్మి, అనిల్, శ్రీనివాస్, రేణుక, శేఖర్ పాల్గొన్నారు.

శిథిలావస్థలో గురుకుల పాఠశాల భవనం

- ఆరుబయటే స్నానాలు, టాయిలెట్లు కరువు - తరగతి గదుల్లోనే లగేజీ - పట్టించుకోని పాలకులు, అధికారులు


గురుకుల పాఠశాల భవనం

జగిత్యాల అగ్రికల్చర్, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): అనాథలు, డ్రాప్ ఔట్ విద్యార్థుల విద్యకోసం ఏర్పాటు చేసిన అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో అసౌకర్యాలు రాజ్యమేలుతున్నాయి. శిథిలావస్థ భవనం, చుట్టూ విష సర్పాల సంచారం, ఆరు బయట స్నానాలు, మల మూత్ర విసర్జనలతో విద్యార్థులు తీవ్రఇబ్బందులు పడుతున్నారు. జిల్లా కేంద్రం నడిబొడ్డున ఉన్న పట్టణ గురుకుల పాఠశాల విద్యార్థుల పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. 46మంది విద్యార్థులున్న ఈ పాఠశాలలో కనీస మౌలిక వసతులు లేక విద్యార్థులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. 5నుంచి 8 తరగతుల విద్యార్థులకు కేవలం మూడు గదులే ఉండడంతో అందులోనే నెట్టుకొచ్చే పరిస్థితి నెలకొంది. వాష్‌రూం, బాత్రూంలలో నీరు లేకపోవడంతో వాటిని లగేజీ స్టోరేజీలుగా విద్యార్థులు వాడుకుంటున్నారు. ఉన్న ఒకే టాయిలెట్‌లో నీటి సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు కాలకృత్యాల నిమిత్తం ఆరుబయటకు వెళ్లాల్సివస్తుంది. కొన్నిసార్లు మున్సిపల్ నల్లా రాకపోతే, చివరికి ట్యాంకర్ తెప్పించి విద్యార్థులకు స్నానాలు, ఇతర అవసరాలకు వినియోగించకోవాల్సి వస్తుందని విద్యార్థులు వాపోతున్నారు. భవనం పగుళ్లతో బిక్కుబిక్కుమంటూ వసతి, విద్యను అభ్యసిస్తున్నారు విద్యార్థులు. తమ సమస్యలపై ఇప్పటికే జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులుకు విన్నవించినప్పటికీ పట్టించుకోవడం లేదని విద్యార్థులు వాపోతున్నారు.

- విష సర్పాలతో బిక్కుబిక్కుమంటూ..

జగిత్యాల పట్టణ గురుకుల బాలుర పాఠశాలకు సొంత భవనం లేకపోవడంతో కొన్నేళ్లుగా ధరూర్ క్యాంపులోని ఎస్సారెస్పీకి చెందిన గెస్ట్‌హౌస్‌లోనే పాఠశాలను నిర్వహిస్తున్నారు. భవనం చాలా ఏళ్లకింద నిర్మించింది కావడంతో పగుళ్లు వచ్చి, శిథిలావస్థకు చేరుకుంది. మరోవైపు భవనం చుట్టూ చెట్లు, పిచ్చిమొక్కలు అత్యధికంగా ఉండడంతో విషసర్పాలు సంచరిస్తున్నాయి. గతంలో పాఠశాల కిచెన్‌లోకి దూరిన పామును చంపారని విద్యార్థులు పేర్కొంటున్నారు. బాత్రూంలు లేకపోవడంతో రాత్రివేళల్లో మలమూత్రాలకు వెళ్లాలంటే భయంగా ఉందని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

- కూతవేటు దూరంలోనే అధికారుల కార్యాలయాలు

2017లో 13 మందితో ప్రారంభమైన పాఠశాలలో ప్రస్తుతం విద్యార్థుల సంఖ్య 46 మందికి చేరింది. ప్రతియేటా విద్యార్థుల సంఖ్య నమోదు అవుతున్నా అసౌకర్యాల కారణంగా విద్యార్థులు ఉండలేక పాఠశాలను వీడి వెళ్లిపోతున్నారు. పాఠశాల భవనం సమీపంలోనే ఎమ్మెల్యే, కలెక్టర్ క్యాంపు కార్యాలయాలు ఉండడం, జిల్లా పోలీసు కార్యాలయం సమీపంలోనే ఆయా కార్యాలయాలు అన్ని హంగులతో ఉంటే, పాఠశాల భవనం మాత్రం శిథిలావస్థలో ఉండడం గమనార్హం. పాఠశాల పరిస్థితులను గతంలోని పాలకుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పాఠశాల భవనాన్ని మరోచోటుకు మార్చాలని విద్యార్థులు వేడుకుంటున్నారు.

- భోజనం పరిశీలించిన ఫుడ్‌సేఫ్టీ అధికారులు

విద్యార్థుల ఇక్కట్లపై వచ్చిన వార్తా కథనాలతో ఫుడ్ సేఫ్టీ అధికారులు పాఠశాలను శుక్రవారం సందర్శించారు. ఫుడ్ ఇన్‌స్పెక్టర్ అనూష ఆధ్వర్యంలో పాఠశాలలో కిచెన్‌ను సందర్శించి భోజన వంట తీరును పరిశీలించారు. బియ్యం, ఇతర వంట సామగ్రి నిల్వ ఉంచేందుకు ప్రత్యేక గది లేకపోవడంతో ఎలుకల వల్ల ఇబ్బంది తలెత్తే ప్రమాదం ఉందని, కూరగాయలు కోసే చోట పరిశుభ్రంగా ఉంచాలన్నారు. కిచెన్ స్టోర్ రూంలు ప్రత్యేకంగా ఉండాలన్నారు. హాస్టల్‌లో వంట మనుషల నిర్లక్ష్యంపై అనూష అసహనం వ్యక్తం చేశారు. విద్యార్థులకు అవస్థలు కలుగకుండా చూడాలని ఆదేశించారు.

భవనం సరిగా లేక ఇబ్బంది..


పాఠశాల భవనం పగుళ్లతో శిథిలావస్థకు చేరింది. కనీసం సరిపడా బాత్రూంలు లేవు. ఆరుబయటే స్నానాలు చేస్తున్నాం. మున్సిపల్ నల్లానీరే ఆధారం. సరిపడాగదులు అవస్థలు పడుతున్నాం. అధికారులు తగిన చర్యలు తీసుకోవాలి.

- రాంచరణ్, 8వ తరగతి విద్యార్థి

విష సర్పాలతో భయంగా ఉంది..


బాత్రూంలు లేకపోవడంతో రాత్రిపూట ఆరుబయటకు మూత్రవిసర్జనకు వెళ్లాల్సి వస్తుంది. పాఠశాల పరిసరాల్లో విషసర్పాల సంచారం ఉంది. బయటకు వెళ్లాలంటే భయమేస్తోంది.

- అశ్వంత్, 8వ తరగతి విద్యార్థి

ఇబ్బందులు గమనించాం..


అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో భవనం శిథిలావస్థలో ఉండడం, ఇరుకైన గదుల్లో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కోవడం వాస్తవమే. పాఠశాలను సందర్శించి పరిస్థితిని గమనించాం. పరిస్థితిని జిల్లా కలెక్టర్‌కు నివేదిస్తాం.

- రాము, జిల్లా విద్యాశాఖ అధికారి

రూ.7వేలు పలికిన పత్తి ధర

జమ్మికుంట, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో క్వింటాల్ పత్తి ధర 7వేల రూపాయలు పలికింది. శుక్రవారం మార్కెట్ యార్డుకు 20మంది రైతులు 127క్వింటాళ్ల విడి పత్తి, 13మంది రైతులు 18క్వింటాళ్ల గోనె సంచుల్లో పత్తి విక్రయానికి తీసుకు వచ్చారు. ప్రైవేట్ ట్రేడర్స్ బహిరంగ వేలం పాట ద్వారా గరిష్ఠ ధర .7వేలు, కనిష్ఠ ధర 6,300 రూపయాలు చెల్లించి పత్తి కొనుగోళ్లు చేపట్టారు. 280 మంది రైతులు 4,500క్వింటాళ్ల పత్తిని సీసీఐకి మద్దతు ధర ప్రకారం విక్రయించారు.

రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక

గంగాధర, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): గంగాధర మండల వివేకానంద విద్యాలయం విద్యార్థిని సాత్విక రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ లక్ష్మారెడ్డి తెలిపారు. ఈనెల 24న ఉమ్మడి జిల్లా స్థాయి హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో రాజన్న సిరిసిల్లలో నిర్వహించిన పోటీల్లో సాత్విక ప్రతిభ చాటి ఎంపికైందని చెప్పారు. సాత్విక ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటుందని తెలిపారు. ఈ మేరకు శుక్రవారం సాత్వికను కరస్పాండెంట్ లక్ష్మారెడ్డితో పాటు ప్రధానోపాధ్యాయులు ఉషారాణి, నర్సింగరావు, డైరెక్టర్ అనంతరెడ్డి తదితరులు అభినందించారు. రాష్ట్ర స్థాయిలో పోటీల్లో రాణించాలని సూచించారు.

నకిలీ విలేకరుల అరెస్టు

మెట్‌పల్లి టౌన్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): మెట్‌పల్లిలో ఇద్దరు నకిలీ విలేకరులను శుక్రవారం పోలీసులు అరెస్టు చేశారు. మెట్‌పల్లి నుంచి సాతారం గ్రామంలోని ఓ కిరాణ షాపునకు సామాను తరలిస్తున్న కారును పట్టణ శివారులో ఆపి బెదిరింపులకు పాల్పడిన ఇద్దరు నకిలీ విలేకరులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ నిరంజన్‌రెడ్డి తెలిపారు. పట్టణానికి చెందిన కార్తీక్, శేఖర్ అనే ఇద్దరు వ్యక్తులు వెంకటరమణ అనే వ్యక్తిని బెదిరింపులకు పాల్పడటంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. అక్రమ కార్యకలాపాలను అడ్డుకుంటామని తెలిపారు.

ఆయిల్‌పామ్ సాగుపై ఆసక్తి..

● ప్రత్యామ్యాయ పంటలపై రైతుల దృష్టి

వరికి బదులు ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని ప్రభుత్వం సూచిస్తోంది. ఆ దిశగా రైతులను చైతన్యపరిచేందుకు చర్యలు చేపడుతున్నది. రాయితీలను సైతం ప్రకటిస్తూ ప్రోత్సాహిస్తోంది. ఈక్రమంలో ఎలిగేడు మండలంలోని లాలపల్లి గ్రామానికి చెందిన పలువురు రైతులు ఆయిల్‌పామ్ సాగుపై ఆసక్తి చూపుతున్నారు. మండలంలోని 12 గ్రామాల్లో రైతులు ఆయిల్‌పామ్ సాగు చేశారు.


ఆయిల్‌పామ్ మొక్కలను పరిశీలిస్తున్న ఉద్యాన శాఖ అధికారి, రైతులు

ఎలిగేడు, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): ఎలిగేడు మండలంలోని 12గ్రామాల పరిధిలో సుమారు 120 ఎక రాల్లో రైతులు ఆయిల్‌పామ్ తోటలను సాగుచేశారు. పెట్టుబడి తక్కువ తక్కువ.. ఆదాయం ఎక్కువ వస్తుం దని అధికారులు సూచిస్తుండడంతో ఆ దిశగా రైతులు మొగ్గు చూపుతున్నారు. రైతులకు ఆయిల్‌పామ్ మొక్క లను ప్రభుత్వం 90 శాతం రాయితీపై అందిస్తోంది. మొక్కల సంరక్షణ కోసం ప్రభుత్వం యేటా ఎకరానికి 4,200రూపాయలను నాలుగేళ్లపాటు నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమచేస్తుంది. మొక్కలు పెరిగి సుమారు 35ఏళ్లపాటు ఏటా ఎకరానికి 10నుంచి 16ట న్నుల వరకు దిగుబడి వస్తుందని ఉదాన్యవన శాఖ అధి కారులు చెబుతున్నారు.

● అంతరపంటలతో ఆదాయం..

లాలపల్లి గ్రామంలోని రైతులు ఆయిల్‌పామ్ తోటల్లో ఆరుతడి పంటలైన టమాట, కాకర, బూరబెండ, అల సంద, కాలీఫ్లవర్ వంటి కూరగాయలతో పాటు, వేరుశ నగ, మొక్కజొన్న, కీరదోస వంటి పంటలను సాగు చేస్తున్నారు. దీంతో రైతులకు అదనపు ఆదాయం సమకూరుతోంది.


లాలపల్లిలో రైతులు సాగుచేసిన ఆయిల్‌పామ్ మొక్కలు

నాలుగు ఎకరాలు సాగుచేశాను..



నాకున్న వ్యవసాయ భూమిలో కొంత వరితో పాటు నాలుగు ఎకరాల్లో ఆయిల్‌పామ్ మొక్కలను పెంచుతున్నాను. ఇప్పటికి ఏడాది కావస్తుండగా అందులో కూరగాయలను సాగు చేస్తున్నాను. అధికారుల సూచనలు, సలహాలను పాటిస్తూ వరిపంటకు వచ్చే ఆదాయాన్ని పొందుతున్నాను.

- బద్దం తిరుపతిరెడ్డి, లాలపల్లి


అంతరపంటగా కూరగాయల సాగు..



రెండెకరాల్లో ఆయిల్‌పామ్ మొక్కలను పెట్టి, అంతర పంటగా కూరగాయలు పండిస్తున్నాను. ప్రస్తుతం టమాట, బీరకాయ పంటలు క్రాప్‌కు వచ్చాయి. అలాగే ఖాలీఫ్లవర్ పూతదశలో ఉంది. అంతరపంటల వేసుకోవడం వల్ల అదనపు ఆదాయం సమకూరుతుంది.

- బి.మల్లారెడ్డి, లాలపల్లి

రైతులు ముందుకు రావాలి..



దీర్ఘకాలిక ఆదాయాన్నిచ్చే, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వచ్చే ఆయిల్‌పామ్ సాగుపై రైతులను చైతన్యపరుస్తున్నాం. అంతర పంటలతో కూడా అదనపు ఆదాయం సమకూరుతుంది. ప్రభుత్వ ప్రోత్సాహకాలను వినియోగించుకుంటూ లాభదాయక పంటలవైపు మొగ్గుచూపాలి.

- అభిలాష్, ఉద్యానశాఖ ఫీల్డ్‌ఆఫీసర్

ఘాట్‌రోడ్డుపై హెచ్చరిక ఫ్లెక్సీల ఏర్పాటు


కొండగట్టు ఘాట్‌రోడ్డు పక్కన ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల వద్ద సీఐ, ఎస్సై

మల్యాల, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): కొండగట్టు ఘాట్‌రోడ్డుపై తరచూ జరుగుతన్న రోడ్డు ప్రమాదాల నివారణకు ఎస్పీ అశోక్‌కుమార్ ఆదేశాల మేరకు మల్యాల పోలీసులు డ్రైవర్లకు అవగాహన కల్పించే ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ఘాట్‌రోడ్డు వెంట అయిదు చోట్ల వాటిని ఏర్పాటు చేశారు. వాహనాలను న్యూట్రల్‌లో కాకుండా గేరులోనే నెమ్మదిగా నడపాలని అందులో సూచించారు. వాహనాల పరిమితికి మించి ప్రయాణించకూడదని పేర్కొన్నారు. ఘాట్‌రోడ్డుపై ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను మల్యాల సీఐ నీలం రవి, ఎస్సై ఎ నరేశ్‌కుమార్ పరిశీలించారు. పరిమితికి మించి వాహనాలను కొండపైన నియంత్రించే చర్యలు తీసుకోవాలని, ప్రమాద నివారణ చర్యలు అవగాహన కల్పించాలని పలువురు కోరుతున్నారు.

మాలల సింహగర్జనను విజయవంతం చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఈసరి జనార్దన్

సుభాష్‌నగర్, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): చెన్నూరు ఎమ్మెల్యే వివేక్‌వెం కట స్వామి ఆధ్వర్యంలో డిసెంబరు 1న హైదరాబాద్‌లోని పరేడ్‌గ్రౌండ్‌లో నిర్వహించనున్న మాలల సింహగర్జన భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మాలల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ ఈసరి జనార్దన్, కో కన్వీనర్ అర్ష మల్లేశం పిలుపునిచ్చారు. శుక్రవారం నగరం లోని ప్రెస్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మాలల పట్ల చూపుతున్న వివక్షను ఎదుర్కోవడం, మాలలపట్ల చిన్నచూపు వంటివి వ్యతిరేకిస్తూ తలపెట్టిన సింహగర్జన సభకు ఉమ్మడి జిల్లాలోని మాలలందరూ అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. మాలలకు జరుగుతున్న అన్యాయం సమాజానికి తెలియజేయడం కోసమే సభను నిర్వహిస్తున్నామని తెలిపారు. హైదరా బాద్ సభకు వెళ్లేందుకు బస్సులను ఏర్పాటు చేశామని తెలిపారు. ఎక్కడ కూడా ఇబ్బం దులు పడకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఈ సమావేశంలో నక్క రాజయ్య, రొడ్డ శ్రీనివాస్, నల్లల కనకరాజు, ఎలదాసరి లింగయ్య, రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో కార్తీక రద్దీ

- ధర్మపురి, వేములవాడలో భక్తుల ప్రత్యేక పూజలు - దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకున్న భక్తులు


ధర్మపురిలో స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు


రాజన్న దర్శనం కోసం క్యూలైన్‌లో బారులుదీరిన భక్తులు

ధర్మపురి, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): కార్తీక మాసం సందర్భంగా ధర్మపురి, వేములవాడ ఆలయాల్లో భక్తుల రద్దీ నెలకొంది. ధర్మపురి క్షేత్రంలో శుక్రవారం భక్తుల రద్దీ విపరీతంగా పెరి గింది. లక్ష్మీనృసింహస్వామి, అనుబంధ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉదయం వరకు క్షేత్రానికి వేలాది మంది భక్తులు క్షేత్రానికి తరలివచ్చారు. గోదావరి నదిలో కార్తీక స్నానాలు ఆచరించారు. మహిళలు నదిలో కార్తీక దీపాలు వదిలారు. భక్తులు ఆలయాలకు చేరుకుని అభిషేకాది పూజలు, కుంకుమార్చన, నరసింహ హోమం, స్వామి వారల నిత్య కల్యాణం జరిపించి పూజలు చేశారు. ఆలయం ఆవరణలో గల ఉసిరిక చెట్టు చుట్టు ప్రదక్షిణాలు చేసి కార్తీక దామోదరుడిని పూజించారు. మహిళలు దీపాలు, వత్తులు వెలిగించి భక్తి ప్రపత్తులు చాటుకున్నారు. ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్ నేతృత్వంలో అర్చకులు, సిబ్బంది భక్తులకు తగు సేవలు అందించారు. కార్యక్రమంలో ఆలయ ఉపప్రధాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసాచార్యులు, సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

● 28వ రోజు గోదావరి హారతి

ధర్మపురి క్షేత్రంలో 28 రోజు శుక్రవారం గోదావరి హారతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్తీక మాసం పురస్కరించుకుని ఉదయం నుంచే భక్తులు క్షేత్రానికి చేరుకున్నారు. ఆలయ వేదపండితులు, అర్చకులు, సిబ్బంది, తిరుమల సేవా గ్రూపు మహిళలు మంగళ వాయిద్యాలు వెంటరాగా సాయంత్రం వేళలో గోదావరి నదికి శోభా యాత్ర నిర్వహించారు. రాత్రి గోదావరి మాతకు హారతి నదిలో దీపాలు వదిలారు.

● రాజన్న ఆలయానికి..

వేములవాడ కల్చరల్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయానికి శుక్రవారం భక్తులు పోటెత్తారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ముందుగా స్వామివారికి ప్రీతిపాత్రమైన కోడెమొక్కు చెల్లించుకున్నారు. కోడెమొక్కు చెల్లింపునకు సుమారు రెండు గంటల సమయం పట్టినట్లు భక్తులు తెలిపారు. కార్తీక మాసం సందర్భంగా భక్తులు రాజన్న ఆలయ ఆవరణలో దీపాలను వెలిగిం చారు. అనంతరం అన్న, కల్యాణ పూజల్లో పాల్గొన్నారు.

● సామూహిక కార్తీక దీపోత్సవం

వేములవాడ కల్చరల్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): వేములవాడ రాజరాజేశ్వరస్వామి దేవస్థానంలో సామూహిక కార్తీక దీపోత్సవం వైభవంగా కొనసాగుతోంది. శుక్రవారం రాజన్న ఆలయ కలావేదికలో సామూహిక కార్తీక దీపోత్సవం కార్యక్రమాన్ని ఆలయ ప్రధాన అర్చకులు ప్రారంభించారు. మహిళలు వివిధ ఆకృతుల్లో దీపాలను వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా కళావే దికలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

● ఘనంగా మహాలింగార్చన

రాజన్న ఆలయంలో మహాలింగార్చన కార్యక్రమాన్ని అర్చకులు ఘనంగా నిర్వహించారు. కార్తీక శుక్రవారం సందర్భంగా ఉదయం ఆలయంలో మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం చేశారు. రాత్రి ఆలయ అద్దాల మండపంలో లింగాకృతిలో పిండితో దీపాలు తయారు చేసి వెలిగించారు.


గోదావరి వద్ద గంగా హారతి పూజలు చేస్తున్న అర్చకులు


రాజన్న ఆలయంలో మహాలింగార్చనలో పాల్గొన్న అర్చకులు, భక్తులు

ధర్మపురి సంస్కృతాంధ్ర కళాశాలకు అంజన్న నిధులు

- అవుట్‌సోర్సింగ్ సిబ్బంది వేతనాల చెల్లింపు

- కొండగట్టుతో పాటు మరిన్ని ఆలయాల నుంచి సేకరణ

మల్యాల, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): ధర్మపురిలో గల శ్రీలక్ష్మీనరసింహ సంస్కృతాంధ్ర కళాశాల అవుట్‌సోర్సింగ్ సిబ్బంది వేతనాల కోసం కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానం నుంచి ఆరు లక్షల రూపాయలు చెల్లించాలనే దేవాదాయశాఖ సూచనల మేరకు కలెక్టర్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. సిబ్బంది వేతనాల కోసం 32 లక్షల రూపాయలను సమకూర్చుతుండగా కొండగట్టుతో పాటు ధర్మపురి లక్ష్మీనర్సింహస్వామి దేవస్థానం నుంచి ఎనిమిది లక్షలు, వేములవాడ రాజరాజేశ్వరస్వామి దేవస్థానం నుంచి తొమ్మిది లక్షలు, యాదగిరిగుట్ట లక్ష్మీనర్సింహస్వామి దేవస్థానం నుంచి తొమ్మిది లక్షల రూపాయల ఆర్థికసహాయం కోరుతూ ఉత్తర్వులు వెలువడ్డాయి. అయితే దేవస్థానాల నుంచి నిధులు సమకూర్చుకోవడంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతుండగా సంస్కృత భాషను కాపాడుకోవడానికేనని పలువురు పేర్కొంటున్నారు. కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానం పరిధిలో నిర్వహిస్తున్న ఆగమ పాఠశాలకు కూడా నిధులు, సౌకర్యాలు, బోధన సిబ్బంది నియామకానికి ప్రభుత్వం, దేవాదాయశాఖ చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

సీఎం కప్ పోటీలు కరీంనగర్‌లో నిర్వహించాలి

- మంత్రి పొన్నంకు క్రీడా సంఘాల వినతి


పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ప్రతినిధులు

కరీంనగర్ స్పోర్ట్స్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): చీఫ్ మినిస్టర్ కప్-2024 రాష్ట్రస్థాయి యోగా పోటీలు కరీంనగర్‌లో నిర్వహించాలని తెలంగాణ యోగా అసోసి యేషన్ ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి సిద్ధారెడ్డి రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కోరారు. ఈ మేరకు శుక్రవారం మంత్రిని చిగురుమామిడిలో పలు క్రీడా సంఘాల బాధ్యులు కలిసి విజ్ఞాపనత పత్రం అందజేశారు. రాష్ట్రస్థాయి కబడ్డీ, వాలీబాల్ పోటీలు హుస్నాబాద్ వేదికగా, రెజ్లింగ్ హనుమకొండలో నిర్వహించాలని కోరారు. రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఎండీ సోని బాలాదేవితో మాట్లాడి రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలు మూడు జిల్లాల్లో నిర్వహించేలా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో తెలంగాణ రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహ్మద్ కరీం, కబడ్డీ సంఘం సభ్యులు కృష్ణ యాదవ్, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఎం సమ్మయ్య తదితరులు ఉన్నారు.

నేడు గోదావరి మహాహారతి

- ఏర్పాట్లను పరిశీలించిన ఉత్సవ సమితి రాష్ట్ర కో కన్వీనర్


ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఉత్సవ సమితి రాష్ట్ర కో కన్వీనర్‌రాంసుధాకర్‌రావు

ధర్మపురి, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): ధర్మపురి క్షేత్రంలో శనివారం సాయంత్రం గోదావరి మహా హారతి కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఇందు కోసం గోదావరి హారతి ఉత్సవ సమితి రాష్ట్ర కో కన్వీనర్ దామెర రాంసుధాకర్‌రావు శుక్రవారం ఏర్పాట్లు పరిశీలించారు. స్థానిక గోదావరి నది మంగళిగడ్డ స్నానఘట్టం వద్ద మహాహారతి కోసం ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ధర్మపురి క్షేత్రంలో 13 ఏళ్లుగా గోదావరి మహా హారతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. కార్యక్రమానికి విశ్వహిందూ మహా సంఘ్ భారత్, శ్రీలంక అద్వైత పీఠాధిపతి అతిథేశ్వరానంద పర్వత, గోదావరి హారతి ఉత్సవ సమితి వ్యవస్థాపక చైర్మన్, బీజేపీ జాతీయ నాయకుడు పోల్సాని మురళీధర్‌రావు హాజరు అవుతారు. వైదిక స్మార్త జ్యోతిష్య పౌరాణికులు పాలెపు భరత్‌శర్మ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించనున్నారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాంసుధాకర్‌రావు కోరారు. కార్యక్రమంలో గోదావరి హారతి ఉత్సవ సమితి జిల్లా కన్వీనర్ శ్రీనివాస్, సభ్యులు సురేందర్‌రెడ్డి, కందాల నర్సింహమూర్తి, బండారి లక్ష్మణ్, బెజ్జారపు లవణ్, సంగి శేఖర్, లక్ష్మీనర్సయ్యగౌడ్, కస్తూరి రాజన్న, సంగి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

సనాతన ధర్మాన్ని కాపాడుకోవాలి


లక్ష్మీనరసింహస్వామి వద్ద పూజలు చేస్తున్న విశోక తీర్థ స్వామి

బీర్‌పూర్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): సనాతన ధర్మాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపైన ఉందని సత్యానంద ఆశ్రమ స్వామీజీ విశోక తీర్థస్వామి అన్నారు. శుక్రవారం బీర్‌పూర్ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం అఖండ జ్యోతి వెలిగించి లక్ష్మీనరసింహస్వామి ఉత్సవమూర్తులతో హిందూ చైతన్య మహా పాదయాత్రను హనుమాన్ ఆలయం నుంచి ప్రారంభించారు. పాదయాత్ర నర్సింహులపల్లి, తుంగూర్, కొల్వాయి, తాళ్ళధర్మారం, కమ్మునూర్ గ్రామాల మీదుగా యాత్ర సాగగా ఆయా గ్రామాల్లోని మహిళలు మంగళహారతులతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ యాత్ర కమ్మునూర్‌లో గల గోదావరి పుష్కర ఘాటు వరకు సాగింది. గోదావరి మాతకు చీరే, సారే సమర్పించి హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విశోక తీర్థస్వామి మాట్లాడుతూ హైందవ ధర్మం సుభిక్షంగా ఉంటేనే ప్రపంచ శాంతి సాధ్యపడుతుందన్నారు. అనంతరం కార్యక్రమానికి ప్రధాన వక్తగా పాల్గొన్న సామాజిక సమరసతా వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్‌జీ మాట్లాడుతూ సమాజంలో అసమానతలు తొలిగించి ప్రతీ ఒక్కరు సోదరులమే అనే భావనను పెంపొందించుకోవాలన్నారు. సామాజిక సమరసతలో భాగంగా నెల రోజుల నుంచి బీర్‌పూర్ లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవాలను గ్రామాల్లోని దళిత బస్తీల్లో నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సమరసతా వేదిక రాష్ట్రసహ కార్యదర్శి పుల్లేరి రామారావు, కనికరం లచ్చన్న, సంపూర్ణ చారి, భూమా రెడ్డి, బీర్‌పూర్ దేవాలయ ప్రధాన అర్చకులు సంతోషాచార్యులు, మధు కుమార చార్యులు, సంతోష్ చార్యులు, బీజేపీ మండల అధ్యక్షుడు ఆడెపు నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

టిప్పర్ బోల్తా.. ఒకరికి గాయాలు

గన్నేరువరం, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గునుకుల కొండా పూర్ శివారులో జంగపల్లికి వెళ్లే ప్రధాన రహదారిపై శుక్రవారం టిప్పర్ అదుపు తప్పి బోల్తాపడిన ప్రమాదంలో డ్రైవర్‌కు గాయాలయ్యాయి. గుండ్లపల్లి నుంచి మండల కేంద్రం మీదుగా పొత్తూరు వరకు కొనసాగుతున్న డబుల్ రోడ్డు పను లకు కాంక్రీటును తరలిస్తున్న టిప్పర్ రోడ్డు అంచు వరకు వెళ్లడంతో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో టిప్పర్ డ్రైవర్ చోటా సాకేత్‌కు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు సాకేత్‌ను ఆస్పత్రికి తరలించారు.

న్యూస్ బాక్స్

గణిత పోటీల్లో ప్రతిభ

ముస్తాబాద్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి) : మండల స్థాయి గణిత పాటవ పోటీల్లో పోతుగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులు ప్రతిభ చాటారు. ప్రథమ స్థానంలో రాగుల చరణ్, తృతీయ స్థానంలో లకావత్ గణేష్ నిలిచారు. శుక్రవారం విద్యార్థులను ప్రధానోపాధ్యాయుడు సురభి రాధాకిషన్ రావు ఉపాధ్యాయులు అభినందించారు.

నియామకం

ఇల్లంతకుంట, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): యువజన కాంగ్రెస్ మానకొండూర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా సాయి వర్మను నియమిస్తున్నట్లు అధ్యక్షుడు అంతగిరి వినయ్‌కుమార్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. జవారిపేట గ్రామానికి చెందిన సాయివర్మ గతంలో మండలంలో పలు బాధ్యతలు నిర్వహించినట్లు పేర్కొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

బీర్‌పూర్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): బీర్‌పూర్ మండలంలోని నర్సింహులపల్లి జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని అధికారులు శుక్రవారం పరిశీలించారు. ఎంఈవో నాగభూషణం, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ నీలిమ తదితరులు ఉన్నారు.

తెలంగాణ ఉద్యమానికి దిక్సూచి కేసీఆర్



అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న శ్రీనివాస్, నాయకులు



దీక్షా దివస్‌లో నాయకులు, కార్యకర్తలు

(5వ పేజీ తరువాయి)

ఉద్యమంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రజలు ఆవిష్కరించుకున్నారని అన్నారు. ప్రజల బాగోగులు చూస్త లేదని తన బ్యాగోగులు చూసుకుంటున్నాడని ఎద్దేవా చేశారు. ఆ బ్యాగులకు కేసీఆర్ చరిత్ర అడ్డువస్తుందని అన్నారు. దీక్ష దివస్ నాడు మలుపు తిప్పితే నేడు బీఆర్ఎస్ మరో దీక్ష దివస్ విజయాన్ని సాధించిందన్నారు. కేటీఆర్ దెబ్బకు ప్రజాపాలన పునాదులు వణికి లగచర్లలో భూమి సేకరణను రేవంత్‌రెడ్డి ప్రభుత్వ రద్దు చేసుకుందన్నారు. తెలంగాణకు ఒక సామాజిక స్వేచ్ఛను కేసీఆర్ తీసుకొచ్చారని, అప్పుడు నువ్వు ఎక్కడ ఉన్నావని ప్రశ్నించారు. గాంధేయ మార్గంలో కేసీఆర్ ప్రత్యేక రాష్ట్రంలో తీసుకొచ్చారన్నారు. కేసీఆర్ వంటి నాయకుడిని చూడలేదని ప్రణబ్ ముఖర్జీ రాసిన పుస్తకంలో ఉందని, ఇప్పుడున్న కాంగ్రెస్ ముఖ్యమంత్రివి మలిపేస్తానంటే మొట్టమొదటగా ప్రణబ్ ముఖర్జీ రాసినది మలిపేయగలవా? అని ప్రశ్నించారు. పక్క పార్టీలో నుంచి వచ్చిన బ్యాగుల బాబుజీకి అసలు ప్రణబ్ ముఖర్జీ తెలుసా? అన్నారు. సామాజిక లక్ష్యం కోసం కేసీఆర్ కేంద్ర మంత్రి పదవిని కాదనుకున్నారని, అది చరిత్రలో నిలిచిపోయిందని అన్నారు. దీక్ష దీవస్ తెలంగాణ ప్రజలందరు చేసుకోవాల్సిన పండగని, కేసీఆర్, జయశంకర్ తెలంగాణకు సూర్యచంద్రుల్లాంటి వారని అన్నారు. తెలంగాణ ఉద్యమం తుది దశకు వచ్చిన సమయంలో పిల్లలు చనిపోవద్దని అమరణదీక్షతో తెలంగాణ సాధ్యమని కేసీఆర్ నవంబరు 29న దీక్షను మొదలుపెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ చైర్ పర్సన్స్ జిందం కళాచక్రపాణి, రామతీర్థం మాధవి, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, బీఆర్ఎస్ సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, సెస్ వైస్ చైర్మన్ తిరుపతి, జడ్పీ మాజీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణారాఘవరెడ్డి, గ్రంథాలయం మాజీ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, సెస్ డైరెక్టర్‌లు, ప్యాక్స్ చైర్మన్లు, వివిధ మండలాల బీఆర్ఎస్ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యాసంగికి రైతు భరోసా

(5వ పేజీ తరువాయి)

1.77 లక్షల ఎకరాల్లో సాగు అంచనా..

రాజన్న సిరిసిల్ల జిల్లాలో యాసంగి సీజన్ నుంచి రైతు భరోసా అందించడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తుండడంతో రైతుల్లో ఆశలు మొదలయ్యాయి. జిల్లాలో యాసంగికి సంబంధించి 1.77 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేస్తారని వ్యవసాయ శాఖ అంచనాలు వేసింది. ఇందులో వరి 1,74,311 ఎకరాలు, మొక్కజొన్న 1431 ఎకరాలు, నువ్వులు 362 ఎకరా లు, పొద్దుతిరుగుడు 810 ఎకరాలు, శెనగలు 178 ఎకరాలు, ఇతర పంటలు 317 ఎకరాలు సాగు చేస్తారని అంచనాలు వేశారు. యాసంగి సాగుకు 42, 733 మెట్రిక్ టన్నులు ఎరువులు అవసరం అవుతాయని, అందులో యూరి యా 21,811 మెట్రిక్ టన్నులు, డీఏపీ 3359 మెట్రిక్ టన్నులు, ఎంవోపీ ఎంపీకేఎస్ 11,516 మెట్రిక్ టన్నులు, ఎంవోపీ 4607 మెట్రిక్ టన్నులు, ఎస్ఎస్‌పీ 1440మెట్రిక్ టన్నులు అవసరం అవుతాయని అంచనాలు వేశారు. సాగుకు వరి విత్తనాలు 18,500 క్వింటాళ్లు, మొక్కజొన్నకు 115 క్వింటాళ్లు, నువ్వులు 6 క్వింటాళ్లు, శెనగలు 18 క్వింటాళ్లు, ఇతర పంటలకు పది క్వింటాళ్ల విత్తనాలు అవసరం అవుతాయని అంచనాలు వేసి అందుకు అనుగుణంగా వ్యవసాయ శాఖ ఏర్పాట్లు చేసింది.

రౌడీ షీటర్లపై నిఘా తీవ్రతరం

సిరిసిల్ల క్రైం, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): రౌడీ షీటర్‌లపై నిఘా తీవ్రతరం చేయాలని ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాలులో వేములవాడ సబ్ డివిజ్ పోలీసు అధికారులతో నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టేషన్‌ల వారీగా రౌడీ షీటర్‌ల వివరాలను సిద్ధం చేయాలన్నారు. నేరాల్లో నిందితులుగా ఉన్న రౌడీ షీటర్‌లు విధిగా పోలీస్‌స్టేషన్‌కు హాజరు కావాలని, లేని పక్షంలో బైండోవర్ చేయాలని అన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవారిపై రౌడీషీట్ తెరవాలన్నారు. ఆయా పోలీస్‌స్టేషన్‌ల వారీగా పెండింగ్‌లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని, న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని అన్నారు. ప్రాసిక్యూషన్‌లో భాగంగా కోర్టు జారీ చేసిన నాన్ బెయిలబుల్ వారెంట్లను నిందితులపై లేదా తప్పించుకు తిరుగుతున్న నేరస్థులపై అమలు పర్చడానికి అధికారులు కృషి చేయాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులను గుర్తించాలని, వారిపై కఠినంగా వ్యవహరించాలని అన్నారు. గంజాయి, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా, జూదం వంటి కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించాలని, వాటి నివారణకు సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ చర్యలు చేపట్టాలని అన్నారు. ట్రాఫిక్ నియమాలను పాటించకుండా రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేయాలన్నారు. ప్రతీ పోలీస్‌స్టేషన్ పరిధిలో డ్రంకెన్‌డ్రైవ్ తనిఖీ చేపట్టాలన్నారు. అవసరమైతే డ్రైవింగ్ లైసెన్స్ రద్దుకు రవాణా శాఖకు సిఫారసు చేయాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగకుండా తనిఖీలు చేయాలన్నారు. ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, వేములవాడ టౌన్, వేములవాడ రూరల్, చందుర్తి సీఐలు వీరప్రసాద్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, మధుకర్, ఎస్ఐలు పాల్గొన్నారు.

కేసీఆర్ రాజీనామా చేయాలి

సిరిసిల్ల టౌన్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి) : అసెంబ్లీ ఎన్నికలలో కామారెడ్డి నియోజకవర్గం ప్రజలు కేసీఆర్‌ను ప్రజాక్షేత్రం నుంచి తిరస్కరించారని, దీనికి నైతిక బాధ్యత వహిస్తూ ముందుగా కేసీఆర్ పార్టీకీ, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని కాంగ్రెస్ సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ అన్నారు. శుక్రవారం సిరిసిల్ల ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమా వేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్‌కు చెందిన కొందరు వ్యక్తులు ప్రజా క్షేత్రంలో లేని వ్యక్తులు అంటూ విమ ర్శలు చేయడాన్ని ఖండించారు. మంత్రిగా, ఎమ్మెల్యేగా ఉన్న వ్యక్తి పదేళ్లలో ఏరోజూ 9, 10, 11, 12 ప్యాకేజీ పనులను పట్టించుకోలేదన్నారు. ఆది శ్రీనివాస్, కేకే మహేందర్‌రెడ్డి ఓడి పోయినా ప్రజాక్షేత్రంలో ఉన్నార న్నారు. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని మట్టికరిపించి వేముల వాడ ఎమ్మెల్యేగా ఆది శ్రీనివాస్ గెలిచి ప్రభుత్వ విప్‌గా ప్రజాక్షేత్రంలో ఉంటున్నారన్నారు. ఒక సంవత్సర కాలంలో జిల్లా అభివృద్ధి కోసం ఆది శ్రీనివాస్, కేకే మహేందర్‌రెడ్డి కలసి రూ.1000 కోట్లు తీసుకొచ్చారని అన్నారు. ప్రాపకంతో ఆది శ్రీనివాస్ విప్ కాలేదని బీసీ బిడ్డగా ముఖ్యమంత్రిని మెప్పించి నిధులు తీసుకొచ్చారని అన్నారు. బీసీ బిడ్డ విప్ కావడంతో బీఆర్ఎస్ నాయకులు ఓర్చుకోవడం లేదని ఆరోపించారు. బీసీలై ఉండి కూడా బీసీ బిడ్డ ఆది శ్రీనివాస్‌పై విమర్శలు చేసేటప్పుడు ఆలోచిం చాలన్నారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లో సిరిసిల్లలోని వస్త్ర పరిశ్రమకు సంబంధించిన సమస్యలపై కేటీఆర్ ఎందుకు మాట్లాడడం లేదన్నారు. పదేళ్ల అధికారంలో ఉన్నా యారన్ డిపో ఎందుకు తీసుకురాలేక పోయారన్నారు. కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు, మహిళ జిల్లా అధ్యక్షురాలు కాముని వనిత, చేనేత వస్త్రవ్యాపార సంఘం అధ్యక్షుడు తాటిపాముల దామోదర్, మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు బొప్ప దేవయ్య, పీసీసీ మాజీ కార్యదర్శి గడ్డం నర్సయ్య, మాజీ కౌన్సిలర్లు, ఆడెపు ప్రభాకర్, ఆడెపు చంద్రకళ, సిరిసిల్ల అర్బన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ నేరెళ్ల శ్రీకాంత్‌గౌడ్, నాయకులు భీమారం శ్రీనివాస్, గుండ్లపెల్లి గౌతమ్ పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన నిర్వాహకుల సమస్యలు పరిష్కరించాలి



వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

ఎల్లారెడ్డిపేట, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలోని నిర్వాహకులు శుక్రవారం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో అప్పులు చేసి వంటలు చేయాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. మధ్యాహ్న భోజన నిర్వాహణను ప్రైవేటు సంస్థలకు అప్పగించడానికి చేస్తున్న ప్రయత్నాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. నిర్వాహకులకు రూ.10 వేల వేతనం చెల్లించాలని, కోడిగుడ్లు, గ్యాస్ సిలిండర్లను ప్రభుత్వమే సరఫరా చేయాలన్నారు. మెనూ చార్జీలను రూ.25కి పెంచడంతోపాటు బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి డిసెంబరు 10, 11 తేదీల్లో విధులను బహిష్కరించనున్నట్లు, సమ్మెకు దిగనున్నట్లు స్పష్టం చేశారు. అనంతరం తహసీల్, ఎంపీడీవో, మండల వనరుల కేంద్రంలోని అధికారులకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్‌యాదవ్, నిర్వాహకులు భాగ్యలక్ష్మీ, నర్సవ్వ, మణెవ్వ, లక్ష్మీ, రాజవ్వ, అంజవ్వ, జక్కవ్వ, లత, జ్యోతి పాల్గొన్నారు.

కోనరావుపేట: మధ్యాహ్న భోజన నిర్వాహకుల పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన నిర్వాహకుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తహసిల్దార్ విజయప్రకాశ్‌రావుకు సిఐటియు ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేసి మాట్లాడారు. నెలల తరబడి బిల్లులు రావడం లేదని అన్నారు. మధ్యాహ్నం భోజనం, గౌరవ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బిల్లులు రాక అప్పుల పాలవుతున్నారని అన్నారు. అంగన్వాడి కేంద్రాలకు గుడ్లు ఎలా సప్లై చేస్తున్నారో ఆ విధంగానే వీరికి కూడా సప్లై చేయాలని అన్నారు. కస్తూరి నర్సవ్వ, పద్మ, కవిత, శ్రీధర్, జల, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా మహాపడిపూజ



అయ్యప్ప మహాపడిపూజ నిర్వహిస్తున్న స్వాములు

సిరిసిల్ల రూరల్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి) : అయ్యప్ప భక్తుల శరణగోష మధ్య స్వామి మహాపడిపూజ మహోత్సవం, గురుపూజోత్సవం కన్నుల పండువగా సాగాయి. సిరిసిల్ల పట్టణంలోని వెంకంపేటలోని ఓఫంక్షన్‌హాల్‌లో పట్టణంలోని కన్నెస్వాముల సన్నిధానం గురుస్వామి గూడెపు (చెరుకు) లక్ష్మీనారాయణ గురుస్వామి 18వ శబరీయాత్ర చేస్తున్న సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన అయ్యప్ప మహాపడిపూజను రాచవిద్యాసాగర్ గురుస్వామి నిర్వహించారు. గురుస్వామి లక్ష్మీనారాయణతోపాటు ఆయన కుమారుడు గూడెపు సాయికుమార్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం విద్యాసాగర్ గురుస్వామి, ముస్తాబాద్ రాజుగురుస్వామి, అల్మాస్‌పూర్‌కు చెందిన శ్రీనివాస్ గురుస్వామి గుడెపు లక్ష్మీనారాయణకు గురుపూజోత్సవాన్ని నిర్వహించారు. గురుస్వాములు నాగిరెడ్డి, ఎరుకుల ప్రకాష్, దుబ్బ విశ్వనాథం, బల్కి రమేష్ పంతులు, కౌన్సిలర్ కల్లూరి రాజు అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా లక్ష్మీనరసింహుడి కల్యాణం



స్వామివారిని దర్శించుకుంటున్న విప్ ఆదిశ్రీనివాస్

రుద్రంగి, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): రుద్రంగి మండలం మానాల లక్ష్మీనరసింహస్వామి కల్యాణ మహోత్సవం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. స్వామివారి కల్యాణానికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, తెలంగాణ కోఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి హాజరయ్యారు. స్వామివారి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తూమ్ జలపతి, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి, మాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య, మాజీ సర్పంచ్ అల్లూరి మానస, ఎర్రం గంగ నరసయ్య, గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, శంకర్, ఇప్ప మహేష్, మాడిశెట్టి అభిలాష్, గోపిడి రవీందర్ రెడ్డి, జక్కు మోహన్, లక్ష్మణ్, జక్కు వంశీ, సూర యాదయ్య, నంద్యాడపు శ్రీనివాస్ పాల్గొన్నారు.

దీక్షా దివస్‌కు తరలిన నాయకులు

ఇల్లంతకుంట, నవంబరు 29: మండలంలోని పలు గ్రామాల బీఆర్ఎస్ నాయకులు మానకొండూర్ నియోజకవర్గంలోని అల్గునూరులో నిర్వహించిన దీక్షాదివస్ కార్యాక్రమానికి శుక్రవారం తరలివెళ్లారు. మాజీ జడ్పీవైస్ చైర్మన్ సిద్దం వేణు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహరెడ్డి, నాయకులు చింతపల్లి వేణురావు, కేవీఎస్‌రెడ్డి, ఒగ్గు నర్సయ్యయాదవ్, సాదుల్, సిద్దం శ్రీనివాస్, రాగటి రమేష్, అనీల్‌కుమార్, రఘు పాల్గొన్నారు.

రుద్రంగి: బీఆర్ఎస్ సిరిసిల్లలో శుక్రవారం నిర్వహించిన దీక్ష దివస్‌కు బీఆర్ఎస్ రుద్రంగి మండల నాయకులు తరలి వెళ్లారు. సెస్ డైరెక్టర్ ఆకుల గంగారం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దేగావాత్ తిరుపతి, మాజీ ఎంపీపీ గంగం స్వరూప రాణి మహేష్, మాజీ సర్పంచ్ మాడిశెట్టి ఆనందం, కంటే రెడ్డి, కమలాకర్, గణేష్, నారాయణ ఉన్నారు.

తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి



ఫిర్యాదు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఇల్లంతకుంట, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వంపైనా, సీఎం రేవంత్‌రెడ్డిపైనా తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు పోలీసులకు శుక్రవారం ఎస్సై శ్రీకాంత్ గౌడ్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మానకొండూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అంతగిరి వినయ్‌కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి తట్టుకోలేక కొంతమంది సోషల్‌మీడియాలో తప్పుడు పోస్టులు పెడుతున్నారని మండిపడ్డారు. తప్పుడు ప్రచారం చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మామిడి నరేష్, నాయకులు ఒగ్గు రమేష్, జమాల్, ఎల్లారెడ్డి, నర్సయ్య, ప్రభాకర్, అంతగిరి శ్రీనివాస్, సాయి వర్మ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు బుద్ధి చెప్పిన ప్రజలు



సమావేశంలో మాట్లాడుతున్న కేకే మహేందర్‌రెడ్డి

సిరిసిల్ల టౌన్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి) : గత సంవత్సరం డిసెంబరు 3న తెలంగాణ ప్రజలు విలక్షణమైన తీర్పునిచ్చారని, బీఆర్ఎస్‌కు బుద్ధి చెప్పారని కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గం ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సిరిసిల్ల పట్టణం కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అంతకుముందు తెలంగాణలో రాచరికపు పరిపాలన సాగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కలెక్టర్ ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని, గత ప్రభుత్వ మోసాలను ఒక్కొక్కటిగా బయటకు తీస్తుంటే ఈ ప్రాంతానికి ప్రాతినిధ్యం వహిస్తున్న కేటీఆర్ పీటాలు కదులుతున్నాయని అన్నారు. గత ప్రభుత్వంలో ఏ అధికారి కూడా నోరు ఎత్తలేదని, ఆ పార్టీ నాయకులు కూడా నోరు ఎత్తలేదని బానిసలా బతుకునీడ్చారని అన్నారు. కొంత మంది అధికారులు కేసీఆర్ కాళ్లు పట్టుకున్నారని అధికారులై ఉండి కాళ్లు పట్టుకోవడం అంటే ఆత్మవంచన చేసుకోవడమేనని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అధికారులకు ప్రజాస్వామిక వాతావరణం కల్పించామన్నారు. రాజ్యాంగంపై ప్రమాణం చేసిన వ్యక్తి అధికారులను ఎట్లపడితే అట్లా అంటున్నాడన్నారు. ఓడి పోయిన తరువాత కేసీఆర్ ఫాంహౌస్ నుంచి బయటకు రావడం లేదని, వీళ్లేమో పదవులు పోగానే మతిభ్రమించి రోడ్లపై తిరుగుతున్నారని విమర్శించారు. లగిచర్లలో కొందరికి డబ్బులు ఇచ్చి రెచ్చగొట్టారన్నారు. జిల్లాలో కేటీఆర్ చెప్పిన అధికారులే ఉండాలంటే కుదరదని కలెక్టర్ చెప్పారని, ఇప్పటికీ కొందరు అధికారులు కేటీఆర్ చెప్పు చేతులో ఉండవచ్చని అన్నారు. దీక్షా దివస్ పేరిట కేసీఆర్ చేపట్టిన కొంగ దీక్ష తెలంగాణ ప్రజలకు తెలుసన్నారు. కేసీఆర్ దొంగ దీక్షతో తెలంగాణ ప్రజలు నాడు తిరుగుబాటు చేశారన్నారు. ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు పొలిమేర దాక తరిమి కొట్టారని, ఉనికిని కాపాడుకోవడం కోసం దీక్షా దీవస్ ముందుకు తీసుకొచ్చారని అన్నారు. అధికారం పోయినా కేటీఆర్ అహంకారాన్ని తగ్గించుకోకుండా ముఖ్యమంత్రిపై వ్యాఖ్యలు చేస్తున్నారని, భాష మార్చుకోవాలని అన్నారు. సిరిసిల్ల ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపించారని, అభివృద్ధి కోసం పోరాడాలని అన్నారు. పది నెలల్లో పక్కనున్న ఎమ్మెల్యే జిల్లా అభివృద్ధికి రూ.1000 కోట్లు తీసుకొచ్చారని, పది సంవత్సరాలపాటు ఉన్నా కనీసం యారన్ డిపో తీసుకురాలేకపోయావని అన్నారు. సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వెల్మల స్వరూపతిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర దేవరాజు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు, మహిళా జిల్లా అధ్యక్షురాలు కాముని వనిత, కౌన్సిలర్లు కుడికాల రవికుమార్, భూక్యా రెడ్డినాయక్, మున్నూరుకాపు సంఘం జిల్లా అధ్యక్షుడు బొప్ప దేవయ్య, మాజీ కౌన్సిలర్లు ఆడెపు చంద్రకళ, యెల్లె లక్ష్మీనారాయణ, పీసీసీ మాజీ కార్యదర్శి గడ్డం నర్సయ్య నాయకులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల్లో పోస్టులను భర్తీ చేయాలి

సిరిసిల్ల కలెక్టరేట్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): పదవీ విరమణ పొందిన అంగన్‌వాడీ టీచర్‌లతోపాటు ఆయా పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కడారి రాములు కోరారు. కలెక్టరేట్‌లో శుక్రవారం జిల్లా సంక్షేమశాఖ అధికారి లక్ష్మీరాజంకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ ఆధార్ కార్డుల అధారంగా ఎక్కువ వయస్సులో ఉన్న వారికి ఇటీవల బోన్‌టెస్ట్‌లు, వయస్సు నిర్ధారణ పరీక్షలు చేశారని, టెస్ట్‌లో వచ్చిన రిపోర్ట్‌ల ఆధారంగా తక్కువ వయస్సు ఉన్న వారిని తిరిగి నియామకం చేయాలని, పదవీ విరమణ పొందిన వారికి పదవీవిరమణ బెన్‌ఫిట్స్ అందించాలని అన్నారు. ఏఐటీయూ జిల్లా అధ్యక్షుడు అజ్జవేణి పాల్గొన్నారు.

మాలల సింహగర్జన పోస్టర్ ఆవిష్కరణ

ఇల్లంతకుంట, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో మాలల సింహగర్జన పోస్టర్‌ను శుక్రవారం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాలమహానాడు మండల అధ్యక్షుడు ఎలుక రామస్వామి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన ఉద్యమానికి అండగా నిలవాలన్నారు. మాలలను అణచివేయాలని చూస్తున్నారని విమర్శించారు. మాలల హక్కుల సాధనకు డిసెంబరు 1న హైదరాబాద్‌లో నిర్వహించనున్న సింహగర్జనను విజయవంతం చేయాలని కోరారు. జిల్లా ఐక్యవేదిక అధ్యక్షుడు తుంగ శివరాం, నాయకులు పాల్గొన్నారు.

జాతీయ బీసీ యువజన సంఘం కార్యవర్గం

రుద్రంగి, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): రుద్రంగి మండల జాతీయ బీసీ యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షుడు దండు వినోద్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా బత్తిని శ్రీహర్షగౌడ్, ఉపాధ్యక్షుడిగా ద్యావల దిలీప్, కార్యదర్శిగా గౌతం, జాయింట్ సెక్రెటరీగా నవీన్, సభ్యులుగా సంజీవ్, శ్రీనివాసులు ఎన్నికయ్యారు.

పాత విధానాన్ని కొనసాగించాలి

సిరిసిల్ల రూరల్, నవంబరు 29 (ఆంధ్ర జ్యోతి): పదోతరగతి పరీక్షలకు పాత విధానాన్ని కొనసాగించాలని, జీవో నంబరు 276ను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాలని టీఆర్‌టీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బుర్ర కృష్ణప్రసాద్, బోయన్నగారి నారా యణ డిమాండ్‌చేశారు. సిరిసిల్లలో శుక్ర వారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కొత్త విధానంతో విద్యా ర్థులు అయోమయానికి గురయ్యే అవకాశముందన్నారు.

నిరుపేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

జగిత్యాల అగ్రికల్చర్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): నిరుపే దల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు, జిల్లా కేంద్రంలోని స్థానిక ఇందిరాభవన్‌లో జగిత్యా ల నియోజకవర్గానికి చెందిన 278 మంది లబ్ధిదారులకు మంజూరైన 2.10 లక్షల రూపాయల విలువగల సీఎం సహాయనిధి చెక్కులను శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ ఆరోగ్యశ్రీని వినియోగించుకొని రూ.10లక్షల ఉచిత వైద్య సేవలు పొందవచ్చన్నారు. రైతులను ఆదుకో వడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. సన్నరకం వడ్లకు 500 రూపాయల బోనస్ ప్రకటించిందన్నారు. రాష్ట్ర ఇప్పటికే 75శాతం రైతు రుణమాఫీ జరిగిందని, మరో 25శాతం మాఫీ చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో రుణమాఫీ చేయలేదన్నారు. ప్రధానీ మోదీ మాటలే తప్ప, రైతాంగానికి మాఫీ చేయాలనే ఆలోచన రాదన్నారు. కేవలం అదానీ, అంబానీలకు మాత్రమే మాఫీ చేస్తారని ఎద్దేవా చేశారు. పేదల సంక్షేమమే రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి లక్ష్యమని, అధికారంలోకి రాగానే మహిళా సంక్షేమానికి ప్రభు త్వం ప్రాధాన్యతను ఇచ్చిందన్నారు. మహిళలకు ఉచిత రవా ణా, రూ.500కే సిలిండర్, రూ.200 యూనిట్ల ఉచిత విద్యుత్ లాంటి పథకాలను మహిళా సంక్షేమంలో భాగంగా అమలు చేశారన్నారు. నియోజకవర్గ పరిధిలోని నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

అర్హులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండ

సిరిసిల్ల టౌన్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): అర్హులందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం అంగా ఉంటుందని కేకే మహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సిరిసిల్ల పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో సీపీఎం నాయకులు, మహిళలు మహేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. డబుల్ బెడ్‌రూం డ్రాలో ఇళ్లు రానివారికి ఇందిరమ్మ ఇళ్ల పథకంలో మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని, ఇంటి నిర్మాణం కోసం రూ.5లక్షలు చెల్లించాలని కోరారు. ఈ సందర్భంగా కేకే మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ డబుల్ బెడ్‌రూం డ్రాలో ఇళ్లు రాని అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తామన్నారు. వార్డుల వారీగా ఇళ్లు రాని వారి పేర్లను రాసి ఇవ్వాలని సూచించారు. గతంలో అనర్హులైన వారికి కేటాయించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లపై విచారణ చేయిస్తామని, వాటిని అర్హులకు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్, పట్టణ కార్యదర్శి అన్నల్‌దాస్ గణేష్, జిల్లా కార్యవర్గ సభ్యుడు కోడం రమణ, జిల్లా కమిటి సభ్యులు సూరం పద్మ, ఎలిగేటి రాజశేఖర్, సురేష్, వీరేశం, తిరుపతి, నల్లబాబు, రూప, స్వప్న, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రైతు పండుగను విజయవంతం చేయాలి



మార్కెట్ యార్డులో కమిటీ పాలకవర్గం సమావేశం

సిరిసిల్ల రూరల్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న రైతు పండుగను విజయవంతం చేయాలని సిరిసిల్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ వెల్మల స్వరూపతిరుపతిరెడ్డి కోరారు. సిరిసిల్ల అర్బన్ పరిధిలోని సర్ధాపూర్‌లో వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం తొలి సర్వసభ్యసమావేశం శుక్రవారం చైర్‌పర్సన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసిందని, సన్నరకం ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 చొప్పున బోనస్ చెల్లించిందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కరువు వస్తుందని బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేశారని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత రైతులు అధికంగా సన్నరకం ధాన్యాన్ని సాగు చేసి రాష్ట్రం ప్రభుత్వం ప్రకటించిన రూ.500 బోనస్ పొందారని అన్నారు. వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సయ్య, సభ్యులు నక్కనర్సయ్య, పోన్నాల పర్శరాములు, ఇటిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, అనుముల శైలజా, కల్లెపల్లి అరుపతిరెడ్డి, గుగ్గిళ్ల రాములు, దుబాల వెంకటేశం, గంగు కొండయ్య, మహమ్మద్ ఖాజా మోయినుద్దీన్, ఆరెపల్లి బాలచందర్, చేపూరి శ్రీనివాస్, ఆడెపు జగన్నాథం పాల్గొన్నారు.